తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
వారం
23 నవంబర్ 2026
పేజీలు - 12

రెవెన్యూ ఉన్నతాధికారిపై
సర్పంచ్ భర్త దౌర్జన్యం?

- భూముల రీ-సర్వేలో ఇన్వాల్వ్
- ఫోన్ చేసి మరీ బెదిరింపులు
- నీ సంగతి చూస్తానంటూ హెచ్చరిక
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- సదరు సర్పంచ్ భర్తపై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్



వెంకటాపూర్, నవంబర్ 23 (జనం సాక్షి): వెంకటాపూర్ మండలంలో అధికారులపై ఓ సర్పంచ్ భర్త దౌర్జన్యం రోజురోజుకీ శ్రుతి మించుతోంది. భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా ఇటీవల విధులు నిర్వర్తించిన సర్వేయర్ల, రెవెన్యూ అధికారుల నుంచి మొదలు ఉన్నతాధికారుల వరకు ఎవరినీ వదలలేదనే ఆరోపణలు ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చకు దారితీశాయి. మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఈ విషయం గురించే ప్రస్తుతం మాట్లాడుకుంటున్నారు. అధికారి అంటేనే భయం, గౌరవం ఉంటుంది. కానీ, ఇక్కడ మాత్రం అధికారినే బెదిరించే పరిస్థితి రావడం అనేది పాలనా వ్యవస్థకు మంచిది కాదని, ఇది కేవలం ఒక్క వ్యక్తికి సంబంధించిన విషయం కాదని, మొత్తం వ్యవస్థ మీద ఒత్తిడి తెచ్చే ప్రయత్నంగా చూడాలని పలువురు మండల వాసులు పేర్కొంటున్నారు.

భూముల రీ-సర్వే అధికారుల పైన అదే తంతు

భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలంలోని ఓ గ్రామంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాల్లో తిరుగుతూ, కొలతలు వేస్తూ, రికార్డులు సరిచూస్తూ, రైతులకు వివరాలు చెబుతూ అలసిపోయిన వారు మధ్యాహ్న సమయంలో భోజనం నిమిత్తం ఒకచోట కూర్చుని భోజనం చేశారు. ఎవరు ఏంటి అనే విషయం కూడా వారికి తెలియకుండానే ఒక వ్యక్తి ఇంట్లో భోజనం చేయాల్సి వస్తుంది. అదేవిధంగా అది ఎవరి స్థలం, ఎవరి పొలం, ఎవరి ఇంటి ముందు అనే విషయం కూడా వారికి తెలియకుండానే కేవలం భోజనం కోసం వారు అక్కడ కూర్చోవాల్సి వచ్చింది. సాధారణంగా ఏ గ్రామంలో అయినా విధులకు వచ్చిన సిబ్బంది ఇలా భోజనం చేయడం కామన్ గా జరిగే విషయమే. అయితే దీనిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదు. కానీ దాన్ని కూడా వదిలేయకుండా సదరు సర్పంచ్ భర్త అక్కడికి వచ్చి సర్వేయర్లను, అధికారులను నిలదీసినట్లు ఆలస్యంగా తెలిసింది. ఎందుకు ఇక్కడ భోజనం చేస్తున్నారు, ఎవరిని అడిగి కూర్చున్నారు, మీకు ఇక్కడ ఏం పని అంటూ గట్టిగా మాట్లాడినట్లు సమాచారం. విధుల్లో ఉన్న సిబ్బందిని ఇలా నిలదీయడంతో వారు ఇబ్బందికి గురయ్యారని, తమ పని వదిలేసి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. పొలాల్లో ఎండలో తిరిగి వచ్చిన వారికి కనీసం భోజనం కూడా ప్రశాంతంగా చేయనివ్వని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సర్వే పనులకు వచ్చే వారు గ్రామాలకు రావడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫోన్‌లో ఉన్నతాధికారికి బెదిరింపు

సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల విషయంలో జరిగిన చిన్న విషయాన్ని పెద్దది చేసిన సర్పంచ్ భర్త, ఆ తర్వాత నేరుగా రెవెన్యూ ఉన్నతాధికారికి ఫోన్ చేసినట్లు తెలిసింది. మండల ఉన్నతాధికారి అనే భయం, గౌరవం కూడా లేకుండా ఫోన్ లో బరితెగించి మాట్లాడినట్లు అధికార వర్గాల ద్వారా ఆలస్యంగా తెలిసింది. ఫోన్ లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, దూషణకు దిగినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా "నీ సంగతి చూస్తా" అంటూ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో "నీ అంతు చూస్తా, వారం రోజుల్లో నిన్ను ఇక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయిస్తా"అంటూ సదరు సర్పంచ్ భర్త బెదిరింపులకు పాల్పడడం అందరినీ ఆశ్చర్యానికి మిగతా 14లో..



విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లాలోని తిర్యాని మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులు సిలబస్ ను త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నాణ్యతతో కూడిన బోధన అందించాలని, విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం శిబిరాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చేయించుకోవాలని, ఆ దిశగా గ్రామాలలో మిగతా 14లో..



ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి) : జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు వారి సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించేలా అధికారులు సమస్యయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలోషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్.సి., ఎస్.టి. అఘాయిత్యాల నిరోధక జిల్లా స్థాయి విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సమావేశానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మిగతా 14లో..

డేంజర్ జోన్ ఇళ్ల జాబితాపై భూ నిర్వాసితుల ఆందోళన

- 846 ఇళ్ల గుర్తింపుపై గ్రామసభలో అభ్యంతరాలు
- 1,062 ఇళ్ల సంగతేంటని అధికారులను నిలదీత
- 18 ఏళ్లు నిండిన పిల్లలకు ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్

పల్వర్, నవంబర్ 23, (జనం సాక్షి) : మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీకి 500 మీటర్ల పరిధిలోని గృహాల సేకరణపై సోమవారం తాడిచర్ల పాత బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో భూ నిర్వాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జెన్కో సీఈవో ప్రకాష్, తహశీల్దార్ రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.2022 డిసెంబర్‌లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ (పీఎన్)లో 2,265 ఇళ్ల వివరాలను ప్రచురించగా, అనంతరం సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులు వాటిలో 1,203 ఇళ్లను అనుమతులతో కూడినవిగా (విత్ పర్మిషన్), గా ప్రకటించి 1,062 ఇళ్లను అనుమతులు లేనివిగా (విత్తౌట్ పర్మిషన్) గా రెవెన్యూ అధికారులు గుర్తించారు. అనంతరం నిర్వహించిన సర్వేలో నివాసయోగ్యమైన, నివాసానికి అనుకూలంగా లేని గృహాలను వేర్వేరుగా పరిశీలించి, 1,203 అనుమతులున్న ఇండ్ల నుంచి కేవలం 846 ఇళ్లనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హతకు గుర్తిస్తూ జాబితాలు ప్రచురించడంపై గ్రామసభలో నిర్వాసితులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.



2008లో ఏపీ జెన్కో పేరిట ఇళ్లకు సీరియల్ నంబర్లు వేసి గుర్తించినప్పటి నుంచి దాదాపు 18 సంవత్సరాలు గడిచిందని, ఈ కాలంలో జనాభా పెరుగుతుందా తగ్గుతుందా? ఏ ప్రాతిపదికన ఇళ్ల సంఖ్యను 1203 నుంచి 846 వరకు చూపించారని అంటూ ఎన్‌హెచ్‌ఆర్‌సీ (నేషనల్ హ్యూమన్ రైట్స్) తరఫున భూ నిర్వాసితుడు బండి సుధాకర్ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్‌ను తీవ్రంగా ప్రశ్నించారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితుడు ఇందరపు మహేందర్ మాట్లాడుతూ.. విత్ పర్మిషన్, విత్తౌట్ పర్మిషన్ అనే తేడా లేకుండా స్థానికులైన నిర్వాసితులందరినీ గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పన్ను నమోదు కోసం గతంలో పంచాయతీ కార్యదర్శి రూ.300కు ఇచ్చే పన్నును రూ.20 వేలు డిమాండ్ చేయడంతో అనేకమంది పేదలు ఆ మొత్తం చెల్లించలేక ఇళ్లను గ్రామపంచాయతీలో నమోదు చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పన్ను నమోదు కాలేదనే కారణంతో స్థానికులను అర్హతకు దూరం చేయకుండా, ప్రతి నిర్వాసితుడిని గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించే దిశగా అధికారులు ఆలోచించాలని కోరారు. ప్రజల తరఫున ఆలోచించి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, బండి సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో 18 సంవత్సరాలు నిండిన ఆడ, మగ పిల్లలకు కటాఫ్ తేదీని కేవలం చట్టపరమైన కోణంలో కాకుండా మానవీయ కోణంలో పరిశీలించాలని కోరారు. నాలుగేళ్లపాటు కటాఫ్ తేదీని పొడిగించి 2026 మార్చి వరకు పరిగణనలోకి తీసుకోవాలని, అప్పటివరకు మిగతా 14లో..

తెలంగాణ వార్డు మెంబర్ ఫోరం జిల్లా అధ్యక్షునిగా కొల్లూరి చంద్రశేఖర్




బజార్హత్నూర్ (జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన 13 వ వార్డు సభ్యుడు కొల్లూరి చంద్రశేఖర్ ను తెలంగాణ వార్డు మెంబర్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబేల్లి జ్యోతి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ వార్డు మెంబర్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాపై నమ్మకంతో నన్ను జిల్లా అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమైన విషయమని వార్డు సభ్యుల సమస్యలపై ఫోరం ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతాయని తెలిపారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్



నిర్మల్ టౌన్: నవంబర్ 23,(జనంసాక్షి) ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని, ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ నైనా రెడ్డి, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ పవన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

కిష్టంపేటలో నూతన చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ



తాండూర్, నవంబర్ 23(జనం సాక్షి) బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం, కిష్టంపేట గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన 'చేయూత' పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సార్ల తిరుపతి చేతుల మీదుగా ఈ పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామని శ్రీనివాస్, ఉప సర్పంచ్ విక్రమ్, వార్డు సభ్యులు మహంకాళి క్రిష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోమిని ఆలి, దుర్గం దామయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆగర్‌గూడలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పోస్టర్ ఆవిష్కరణ



పెంచికల్ పేట్ నవంబర్ 23,(జనంసాక్షి) మండలంలోని ఆగర్‌గూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అవగాహన పోస్టర్‌ను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి. రాజేశ్వరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కుటుంబాన్ని పోషించే 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తి మరణించినట్లయితే, ఆ కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఆధార్ కార్డ్ మరియు అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీ / ప్రత్యేక శిబిరాల ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కిష్టయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నందులపల్లిలో నూతన పింఛన్ పత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నెన్నెల, నవంబర్ 23 (జనం సాక్షి) నందులపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ పత్రాలతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ కామెర వనిత శంకర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఠాకూర్ గజేందర్ సింగ్, గ్రామ కార్యదర్శి ఎ. సరిత, కారోబార్ తోట వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి



లక్ష్మణ చందా, నవంబర్ 23 (జనం సాక్షి): చెరువులో స్నానం చేసేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన లక్ష్మణ చందా మండలం నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన కూన లింగన్న (50), తండ్రి పోతన్న, ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తి. అదే గ్రామానికి చెందిన రేణి లింగవ అంత్యక్రియలు ముగించుకుని సోమవారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో గ్రామంలోని చెరువులో స్నానం చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో చెరువులోకి దిగుతుండగా లోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. ఈత రాకపోవడంతో బయటకు రాలేక నీటిలోనే మృతి చెందాడు.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఎస్పీ .జానకి షర్మిల



నిర్మల్ టౌన్, నవంబర్ 23, (జనంసాక్షి): జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో విచారణ చేపట్టి బాధితులకు సకాలంలో న్యాయం అందించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేస్తూ పారదర్శకంగా సేవలందించడం, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



జైనూర్, నవంబర్ 23 (జనం సాక్షి) ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా అందించడమే లక్ష్యంగా మర్లవాయి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన సామాజిక భద్రతా పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కనక ప్రతిభ, ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పెన్షన్లను మంజూరు చేసిందని సర్పంచ్ తెలిపారు. ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అర్హులందరికీ పెన్షన్లు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఇంకా ఎవరికైనా పెన్షన్ మంజూరు కాకపోతే, సంబంధిత పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని, త్వరలోనే వారికి కూడా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెన్షన్ మంజూరు పత్రాలు చేతికి అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ ప్రతిభ, గ్రామ పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

కొట్ల బి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



సారంగాపూర్, నవంబర్ 23 (జనం సాక్షి) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కొట్ల బి గ్రామంలో సోమవారం సన్నపు దొడ్డు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు విక్రయించుకోవచ్చని దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్గరి అజయ్, ఉప సర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి, మ్యాక్స్ ప్రెసిడెంట్ ఇప్ప వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు, సాదు రామ్ రెడ్డి, నారాయణరెడ్డి, సత్యపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీ విద్యాప్రకాశానంద గీత ఆశ్రమంకి సౌండ్ సిస్టమ్ విరాళం



సారంగాపూర్, నవంబర్ 23 (జనం సాక్షి) సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామస్తులైన బలస్తు గంగమని-రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గీత ఆశ్రమం లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా 38000 రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టమ్ ని విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కైవల్య నందగిరి స్వామి, గ్రామ కమిటీ సభ్యులు తల్ల భుమన్న, చిల్లారి మల్లయ్య, సగ్గం స్వామి, నాయకులు భూమారెడ్డి ,మసీరుద్దిన్, నిమ్మల రాజు, తల్ల అర్జున్, భీమన్న తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో సమయపాలన పాటించని అధికారులు

ఖాళీ కుర్చీలతో సమావేశం



సారంగాపూర్, నవంబర్ 23(జనం సాక్షి). ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు తమ వంతు కృషి చేస్తున్నారు. అయితే పలువురు అధికారులు ఈ బృహత్తర కార్యక్రమాన్ని నీరుగారుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతోంది. సారంగాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీఓ, ఎంఆర్ఓ, ఎంపీఓలు ఉదయం 10 గంటలకు కార్యక్రమానికి హాజరు లేకుండా కనిపించింది. ఆయా శాఖలకు చెందిన అధికారులు మాత్రం 11, 12 గంటల వరకు కార్యక్రమానికి రాకుండా చుట్టపు చూపుగా వచ్చి హాజరు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రజావాణిలో కేవలం రెండు దరఖాస్తులు వచ్చినట్లు సీనియర్ అసిస్టెంట్ హారిక తెలిపారు.

నూతన వధూవరులకు మాజీ మంత్రి అల్లోల ఆశీర్వాదం



లక్ష్మణచందా, నవంబర్ 23, (జనం సాక్షి): మండలంలోని చామన్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల మోహన్ రెడ్డి రెండో కుమారుడు నిఖిల్ రెడ్డి, మనీషా రెడ్డిల వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నూతన వధూవరుల నివాసానికి వెళ్లి నిఖిల్ రెడ్డి, మనీషా రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లోల సురేందర్ రెడ్డి, చామన్ పల్లి సర్పంచ్ అయిట్ల లక్ష్మి-సుదర్శన్, బోరిగాం సర్పంచ్ అర్జున్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పీవీ రమణ రెడ్డి, అనుముల భాస్కర్, మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్, కేశం రమేష్, నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గోవర్ధన్, ఉప సర్పంచ్‌లు ఏలేటి గంగారెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమేష్ (చిట్యాల), పడిగెల గంగాధర్ (చామన్ పల్లి), మాజీ ఉప సర్పంచ్ కొమ్మోజీ రమణ, గ్రామ నాయకులు కొమ్ముల మహిపాల్ రెడ్డి, బొమ్మెనా రాజేందర్, బొమ్మెనా మధు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ నివాళులర్పించిన

చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి



చెన్నారావుపేట, నవంబరు 23(జనం సాక్షి): మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మంచాల పురుషోత్తం (65) అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమారులు మంచాల నరేష్, మంచాల సురేష్, మంచాల దేవేందర్ లు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి జల్లి గ్రామానికి చేరుకుని పురుషోత్తం మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ మంచాల పురుషోత్తం జల్లి గ్రామ ప్రజలకు, తమ సామాజిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట నాయకులు మంచాల సుధాకర్, మంచాల సదయ్య, మంచాల శ్రీనివాస్, కలపాక శామ్యూల్, కలపాక కుమారస్వామి, మంచాల భాస్కర్, మంచాల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి టాలెంట్ టెస్టుల్లో నైన్‌పాక విద్యార్థుల ప్రతిభ



చిట్యాల, నవంబర్ 23(జనం సాక్షి): మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో నైన్‌పాక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. చిట్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పదో తరగతికి చెందిన ఎస్. వర్షిత్, తొమ్మిదో తరగతికి చెందిన డి.శృతి, ఎనిమిదో తరగతికి చెందిన బి. సుస్మిత ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.అదేవిధంగా ఎల్టా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ జూనియర్ విభాగంలో ఆరో తరగతి విద్యార్థిని శ్రేయాన్ని ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది.విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత, పల్లవి, ప్రవీణ్ కుమార్, రఘు, ప్రసాద్, నాగరాజు, కోటేశ్వరరావు, శ్రీనివాస్, రఘునాథ్, ఓదేలు, సీఆర్పీ తిరుపతితో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి సోమవారం తెలిపారు. అమీనాబాద్ కళాశాలలో ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని లకావత్ రాజేశ్వరి జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జూనియర్ విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు.వరంగల్ జిల్లాలోని అన్నారం గ్రామంలో గల పల్లవి స్కూల్లో నవంబర్ 15, 16 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో రాజేశ్వరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.నవంబర్ 28, 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ లోని మణిపురి ప్రాంతంలో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థిని రాజేశ్వరిని అభినందించారు.

వేం అభిమాని మృతి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మి గౌడ్

కేసముద్రం,నవంబర్ 23 జనం సాక్షి: మండలంలోని అర్పణపల్లి గ్రామంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి అభిమాని రాములు గౌడ్ మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మి గౌడ్ స్థానికి సర్పంచ్ చీర వెంకటమ్మ వీరాస్వామి,స్థానిక నాయకులతో కలిసి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,సుధాకర్,ఉపసర్పంచ్ కంచ రాధిక,రాజు గౌడ్,శ్రీనివాస్,గంధసిరి వెంకన్న,గంధసిరి వెంకటాద్రి, గంధం సంతోష్ కుమార్, చీర కిష్టయ్య, చీర బుచ్చిరం, గంధసిరి యాదగిరి, బబ్బురు ఉప్పలయ్య, సింగని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



రెబ్బెన, నవంబర్23 (జనంసాక్షి): రెబ్బెన మండలానికి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టనున్న ఎండీ అంజద్ పాషాను ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు చేపడుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు లావుడ్య రమేష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోడెమ్ సుదర్శన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు మోడెమ్ చిరంజీవి గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం రాజేష్, నాయకులు వనమాల మురళి, గోడిసేలా భార్గవ్ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, వాడై నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో వాహనదారుల ఇబ్బందులు



కౌటాల నవంబర్ 23(జనం సాక్షి): ఉదయం వేళల్లో కమ్ముకున్న దట్టమైన పొగమంచుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలో సోమవారం ఉదయం రహదారులపై పొగమంచు కమ్ముకోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సి వచ్చింది.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు పొగమంచు కారణంగా ఇబ్బందులు పడ్డారు.లైట్స్ వేసుకొని నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.ఉదయం పూట మొదలైన పొగ మంచుతో పాద చారులు, రైతులు కూడా ఇబ్బంది పడ్డారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ₹5 లక్షల 'ఇందిరమ్మ జీవిత బీమా' ధీమా!



జైనూర్, నవంబర్ 23 (జనం సాక్షి) మండలం గూడమామల గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ జీవిత బీమా' (₹5 లక్షల బీమా) పథకం పంపిణీ కార్యక్రమం గూడ మామడ,లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక సర్పంచ్ కుమ్ర యశోద, మాట్లాడుతూ,లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేశారు. ఆపదలో ఆర్థిక అండ: కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడే పేద కుటుంబాలకు ఈ ₹5 లక్షల బీమా పథకం ఒక వరంలా మారుతుందని, పేర్కొన్నారు. ఎటువంటి వివక్ష లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు, బాధిత కుటుంబాలకు ఎలాంటి జాప్యం లేకుండా తక్కువ సమయంలోనే బీమా మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్ర యశోద కేశవ్, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇందిరమ్మ బీమా పథకంపై అవగాహన



రెబ్బెన, నవంబర్23 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గంగాపూర్ సర్పంచ్ వెంకటేశం చారి తెలిపారు. సోమవారం గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీమా కోసం దరఖాస్తు చేసుకున్న లెక్కల రాజేశ్వరి, వాడై సావిత్రిలకు దరఖాస్తు పత్రాలను అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తుల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లెండుగురే ఇస్తారి, కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు దుర్గం వెంకట్ రాజేష్, జాగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గందే సంతోష్‌పాల్గొన్నారు.

భూసార పరిరక్షణే లక్ష్యంగా ఖేత్ బచావో అభియాన్

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు



కౌటాల నవంబర్ 23(జనం సాక్షి): గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖేత్ బచావో అభియాన్'పై వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రైతులకు భూసార పరిరక్షణ, భూ యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, ఎరువుల యాజమాన్య పద్ధతులపై నాగేపల్లి, తలోడి,గురుడ్ పేట్అ, ముత్తంపేట్ గ్రామాల్లో గ్రామాల్లో అవగాహన కల్పించారు.భూమి సారాన్ని పెంపొందించుకోవడంతో పాటు పంటల దిగుబడులు మెరుగుపడేలా రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలని అధికారులు సూచించారు. పంట మార్పిడి ద్వారా నేలలో పోషకాలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలని, అవసరానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని వివరించారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దీర్ఘకాలికంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకునే విధానాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమాలను వ్యవసాయ విస్తరణ అధికారులు అంజన్న, ఘనశ్యామ్, సాగర్, రాజేశ్వర్, రేష్మిత, కల్పనా, కవితతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సిఓఈ విద్యార్థులు



బెల్లంపల్లి, నవంబర్ 23, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా సమైక్య పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విజయసాగర్ తెలిపారు. అండర్ 19 పాఠశాల క్రీడా సమైక్య పోటీలకు ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోర్లకుంట కౌశిక్, బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాడి సాయి కిరణ్ ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. జోనల్ సాయి పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 23 నుంచి 26 వరకు మహబూబ్నగర్లో హైస్కూల్లో జరుగుతాయని అండర్ 19 ఉమ్మడి అదిలాబాద్ ఎస్జీఎఫ్ సెక్రటరీ బి బాబురావు తెలిపారు. మంచిర్యాల డిఐఈఓ మదర్ గౌడ్ కాలేజీ క్రీడా సమైక్యలో విద్యార్థులు పోటీలలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. జెడ్ఓ శారద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి జాతీయ స్థాయిలో పాల్గొనాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చ కుర్తి రాజశేఖర్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పూర్తి చేస్తూ ఉండాలి

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



నిర్మల్ బ్యూరో నవంబర్ 23,(జనంసాక్షి) ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవరావు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ జిలా ్ల ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి) :ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మీ ప్రమాణం యాప్ ద్వారా ఆన్లైన్‌లో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తమ హాజరు ను తప్పనిసరిగా వేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 129 అర్జీలు, ఆర్డీవో కార్యాలయాల్లో 51, ఎంపీడీవో కార్యాలయాల్లో 116 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 296 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కులవృత్తిదారుల ఆర్థిక అభ్యున్నతే

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ముస్లిం - తురక కాశీ లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల,నవంబర్ 23, (జనంసాక్షి): కులవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఆధునిక పనిముట్లు అందించి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామం, నడికూడ మండలం కౌకొండ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది ముస్లిం – తురక కాశీ కులవృత్తిదారులకు పనిముట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులవృత్తిదారుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వం అందించిన పనిముట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీవీజు పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధితో పాటు నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌పై రైతులతో సమీక్ష సమావేశం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నడి కూడ నవంబర్ 23 (జనం సాక్షి) : సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడికూడ మండలం కంటత్మకూర్ రామకృష్ణాపూర్, ధర్మారం, చర్లపల్లి, కౌకొండ గ్రామాలకు చెందిన రైతులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతి, రైతులకు నీటి సరఫరా, మోటార్లు, పైప్ లైన్లు, విద్యుత్ సదుపాయం తదితర అంశాలపై ఎమ్మెల్యే రైతులతో సమావేశంనిర్వహించారు .రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆయా గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ కంటత్మకూర్ సర్పంచ్ తిరుపతి ధర్మారం సర్పంచ్ ఎల్ల స్వామి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ పెండ్లి రాజు చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక శంకర్ చర్లపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మెర నరేందర్

ఉత్తర్వులు జారీ చేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నరేందర్

అభినందించిన వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ చిలువేరు శ్రీనివాస్

చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర నరేందర్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ మేరకు నరేందర్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బొమ్మెర నరేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయూబ్, మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, జిల్లా, మండల స్థాయి సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలకు, ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి అంకితభావంతో నిర్వహిస్తూ,



రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ నూతన రాష్ట్ర కార్యదర్శి బొమ్మెర నరేందర్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రస్థాయిలో ఎస్సీ విభాగం కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.

సర్పంచ్ ఎన్నిక వెంటనే నిర్వహించాలి

నల్లబెల్లి, నవంబర్ 23 (జనంసాక్షి): మండలంలోని లెంకాలపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఖాళీగా ఉన్నందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్ అన్నారు. ఈ మేరకే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో నాయకులతో కలిసి అతను వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న సర్పంచ్ పదవికి వెంటనే ఎన్నికలు నిర్వహించి కొత్త సర్పంచ్‌ను ఎన్నుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్‌గా ఎన్నికైన కొద్ది కాలంలోనే విజయలక్ష్మి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. దాతల సహకారంతో వాటర్ ప్లాంట్, వైకుంఠ రథం ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ కొత్త లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, బోరుబావులు, ఎర్తవర్క్ వంటి అభివృద్ధి పనులకు కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామస్తులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై, పదవీకాలం పూర్తికాకముందే మృతి చెందడం గ్రామానికి తీరని లోటన్నారు. సర్పంచ్ పదవి ఖాళీగా ఉండటంతో గ్రామ



పరిపాలన, అభివృద్ధి పనులపై ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి స్పందించి ఎన్నికల నిబంధనల ప్రకారం సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఖాళీగా ఉన్న పదవిని భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోయిన పోషాలు యాదవ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సృజనా రత్నాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ఆకుల సాంబారావు, ప్రస్తుత వార్డు సభ్యులు గడ్డమీద బాబు గౌడ్, మామిండ్లపల్లి రాణి రాజు, యువజన నాయకులు మేకల వెంకటేష్ ముదిరాజ్, నాసపోయిన కిరణ్ యాదవ్, నాతి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణ వరంగల్‌కు గర్వకారణం :వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి) : వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా విద్యా, వైద్య రంగాల్లో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన వరంగల్‌ను క్రీడా రంగంలోనూ దేశస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు .సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అధికారిక మస్కట్ 'నీలమణి' పోస్టర్‌ను మందిరంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌లతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ. వరంగల్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు స్పోర్ట్స్ హబ్‌గా కూడా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ఇప్పటికే స్పోర్ట్స్ స్కూల్, స్పోర్ట్స్ స్టేడియం మంజూరు చేయడంతో పాటు ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు వరంగల్‌కు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 పోటీలను హనుమకొండలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎనిమిదవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద ఎంపీ, ఎమ్మెల్యేలు ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా అదనపు కలెక్టర్ రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్, ఇతర అధికారులతో పాటు అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, జూడో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాష్ యాదవ్, టెన్నీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ద్వారా అక్రమ పట్టాలు తొలగించాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు డిమాండ్



మహా ముత్తారం నవంబర్ 23 (జనం సాక్షి) రైతులకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగే విధంగా భూములపై రీ సర్వే ద్వారా అక్రమ పట్టాలను గుర్తించి తొలగించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరిరాజు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో సంబంధిత అధికారులకు మాదారం దయ్యాల కుంట భూములపై రీ సర్వే ద్వారా అక్రమ పట్టాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని మాదారం గ్రామ శివారులో గల దయ్యాల కుంటల భూములపై ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేలో, గతంలో అక్రమంగా పట్టాలు చేసుకున్న వారి పట్టాలను సమగ్ర విచారణ జరిపి వెంటనే తొలగించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహా ముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు, నాయకపోడ్ సేవాసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య డిమాండ్ చేశారు. సుమారు 38 సంవత్సరాల క్రితం ఈ భూముల విషయంలో వివాదం ఏర్పడిందని, గతంలో అప్పటి మాదారం గ్రామ సర్పంచ్ ఆసినా బేగం, ఆమె భర్త అల్లావొద్దీన్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారని తెలిపారు. అప్పటి తహసీల్దార్ అక్రమ పట్టాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం 91/621, 91/557, 91/302, 85దీ, 52, 84, 82/2 సర్వే నంబర్లలోని మరి కొంత మంది మరియు అప్పటి రైతు సమన్యాయ కమిటీ అధ్యక్షుడితో కుమ్మకై అక్రమ పట్టాలు చేసుకున్నారు., పాత రెవెన్యూ రికార్డులు, పట్టాల మంజూరు ప్రక్రియను పరిశీలించాలని కోరారు. పట్టాల మంజూరులో అక్రమాలు జరిగినట్లు తేలితే చట్టప్రకారం వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ప్రజావాణి ద్వారా ఎంపీడీవో, తాసిల్దార్ , జిల్లా కలెక్టర్ గార్లకు వినతిపత్రం అందజేసి, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అధికారులు స్పందించకపోతే గ్రామ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ పోచయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాయకపోడ్ సేవాసంఘం పాల్గొన్నారు.

ప్రజావాణిలో సమస్యల గోడు..దివ్యాంగుడిని ఆదుకోండి





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ప్రతి సోమవారం తరహాలోనే ఈ సోమవారం కూడా ప్రజలు తమ గోడు కలెక్టర్‌కు వినిపించారు. ఇందులో భాగంగా సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, మానవతా దృక్పథంతో పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ ఓ దివ్యాంగుడు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశాడు. ములుగుపల్లి గ్రామ నివాసి తాళ్ల లక్ష్మయ్య తన వినతిపత్రంలో తాను దివ్యాంగుడినని, ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉందని పేర్కొన్నాడు. సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపాడు. తన పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి వికలాంగుడైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరాడు.

ఐదు గ్రామాల రైతులకు భూ యజమాన్య హక్కు పట్టాలు ఇవ్వాలి.. చెరువులకు మైనింగ్ నీటిని మళ్లించాలని కలెక్టర్‌కు వినతి..

పెద్దాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని భావుసింగ్ పల్లి, సుబ్బక్కపల్లి, పెద్దాపూర్, గుర్రంపేట, రామనాయక్ తండా ఈ ఐదు గ్రామాల ప్రజలకు భూ యజమాన్య హక్కు పట్టాలు మంజూరు చేయాలని, ఓపెన్ కాస్ట్ భూగర్భ గనుల నుండి వెలువడే నీటిని ఐదు గ్రామాల చెరువులకు మళ్లించాలని కోరుతూ ఐదు గ్రామాల గ్రామ ప్రజలు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామాల పరిధిలోని అనేక భూములకు ఇప్పటివరకు భూ యజమాన్య హక్కు పట్టాలు మరియు పట్టాదారు పాస్ పుస్తకాలు లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ ఐదు గ్రామాల పరిధిలోని భూములకు సంబంధిత అధికారులచే సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన భూ యజమానులకు భూ యజమాన్య హక్కు పట్టాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా ఓపెన్ కాస్ట్ భూగర్భ గనుల నుండి వెలువడే నీటిని పైప్ లైన్ ద్వారా తమ ఐదు గ్రామాల పరిధిలోని చెరువులకు మళ్లించే విధంగా తగిన చర్యలు తీసుకొని, తమ గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తమ ఐదు గ్రామాల ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, భూ యజమాన్య హక్కులు కల్పించడంతో పాటు, చెరువులకు నీటిని మళ్లించే ఏర్పాట్లు చేయవలసిందిగా కలెక్టర్‌ను కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(జనంసాక్షి): బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో బాల్య వివాహాల ముక్త్ భారత్ 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, బాల్య వివాహాల వలన చిన్న వయసులోనే బాలికలు అనేక సామాజిక, ఆరోగ్యకరమైన సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలించేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికలు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూప, బాలల సంరక్షణ అధికారి మహేష్, ఎయిడ్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త సంతోష్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర గోశాల గోమాతలకు గడ్డి దానం



టేకుమట్ల నవంబర్ 23 జనం సాక్షి టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర గోశాలకు రావికంటి యాదగిరి ఉషశ్రీ దంపతుల (టేకమట్ల) వారి కుమారుడు సాయి దీపక్ గోవులకు 80 గడ్డి కట్టలు దానం ఇచ్చారు. వీరి కుటుంబాలకు గోశాల నిర్వాహకులు తాటికొండ చక్రపాణి , సహాయకులు మారం సరోత్తంరెడ్డి, శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గౌరిశెట్టి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలుపుతూ గోమాత ఆశీస్సులు వీరి కుటుంబాలకు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్య భోగభాగ్యాలతో ఉండేలా గోదాదేవి ఆశీస్సులు ఉండాలని కోరారు.

ఇందిరమ్మ బీమాతో పేద కుటుంబాలకు భరోసా -- మహ్మద్ మాసుద్



బచ్చన్నపేట (జనం సాక్షి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా ఇందిరమ్మ బీమా పథకాన్ని బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహ్మద్ మాసుద్, గ్రామ సర్పంచ్ ఫిరోజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ బీమా పథకం ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దత్తపు నరేష్.గ్రామశాఖ అధ్యక్షులు అకిరెడ్డి శ్రీధర్. ఈర్ల శివరములు. సిద్దులగుట్ట డైరక్టర్ సీపాతి ప్రభాకర్. ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల మహేందర్.ఎస్సి డిపార్ట్మెంట్ మండల్ చైర్మెన్ బొట్టు గణపతి.గ్రామ శాఖ ప్రధానకార్యదర్శి సంగమళ్ళ బాలస్వామి. వార్డ్ సభ్యులు సునీత. సతీష్.తాళ్లపల్లి బాబు.యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు అనిల్. పంచాయితీ సెక్రెటరీ అజిజ్ పాషా గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల పారితోషికం ఏమైంది..?

నిధులు డ్రా.. సిబ్బందికి పైసా అందని వైనం!

నల్లబెల్లిలో ఎన్నికల విధుల పారితోషికం చెల్లింపులపై అనుమానాలు



నల్లబెల్లి, నవంబర్ 23 (జనంసాక్షి): ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి చెల్లించాల్సిన పారితోషికం ఏమైంది..? నిధులు డ్రా చేసి బిల్లులు క్లోజ్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నా.. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించిన సిబ్బంది చేతికి మాత్రం డబ్బులు అందలేదు. నల్లబెల్లి మండలంలో ఎన్నికల పారితోషికం చెల్లింపుల వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. మండలంలోని ఈజీఎస్ విభాగానికి చెందిన 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరుగురు కార్యాలయ సిబ్బందితో పాటు ఎంఆర్సీ కార్యాలయ సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్, ఐఈఆర్పీలు, ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ తదితర సిబ్బందికి ఇప్పటివరకు పారితోషికం అందలేదని తెలుస్తోంది. ఒక్కొక్కరికి రూ. 2 వేల నుంచి రూ. 6 వేల వరకు చెల్లించాల్సి ఉందని బాధితులు చెబుతున్నారు. ఎన్నికల విధుల కోసం రేయింబవలు శ్రమించిన సిబ్బందికి రావలసిన పారితోషికం చెల్లింపులో జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. నిధులు ఎక్కడికి వెళ్లాయి? బిల్లులు క్లోజ్ అయితే చెల్లింపు ఎందుకు జరగలేదు? అనే అంశములపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సిబ్బందికి రావలసిన ప్రతి రూపాయి చెల్లించడంతోపాటు, చెల్లింపులో జాప్యానికి బాధ్యులెవరు తేల్చాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

- చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ....



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనంసాక్షి): ఇందిరమ్మ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, లింగాపురం గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు, కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ధర్మ తండా సర్పంచ్ బోడ రవి, చెరువు కొమ్ము తండా సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, భోజేర్వు గ్రామ సర్పంచ్ కుసుమ సతీష్‌లు అన్నారు. సోమవారం మండలంలోని లింగాపురం, పాపయ్యపేట, ధర్మ తండ, చెరువుకొమ్ము తండ, భోజేర్వు గ్రామాలలో ఇందిరమ్మ జీవిత బీమా ఆన్ లైన్ నమోదు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ కోనాపురం, లింగాపురం గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద కొనసాగుతున్న ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18 నుండి 59 ఏళ్ల లోపు వయసు కలవారు ఇంటి పెద్ద ప్రమాదవశాత్తు కాని సాధారణ మరణం చెందిన ప్రభుత్వం రూ. 5 లక్షలను అందిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఆన్ లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ మహమ్మద్ రషీద్, పంచాయతీ కార్యదర్శులు అనిత, కత్తెరపల్లి రాజు, చిత్తరంజన్, పుట్టపాక ప్రియాంక, అనిల్ కుమార్, షేక్ షాహిద్ పాషా, గ్రామ ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన.. డివిజనల్ పంచాయతీ అధికారి కే.సతీష్



కాసిపేట నవంబర్ 23 (జనంసాక్షి): కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులను సోమవారం డివిజనల్ పంచాయతీ అధికారి బెల్లంపల్లి, కే.సతీష్ పరిశీలించారు. గ్రామాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న తాగునీటి సరఫరా, వీబీజీ రామ్ జీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. వీబీజీ రామ్ జీ పనుల్లో చేపడుతున్న ఇంకుడు గుంత లకు మార్క్ అవుట్ ఇచ్చారు.గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణం లో ఉన్న ఇంకుడు గుంతలు బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణ పనులు , పారిశుధ్య పనుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలమట్టాలు పెరుగుతాయని, గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద వీటి నిర్మాణం చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.అనంతరం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు.గ్రామపంచాయతీ కి మంజూరు అయిన టువంటి విలేజ్ ఆర్గనైజేషన్ (ఐ) భవన నిర్మాణస్థలన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్,ఎంపీవో షేక్ సప్దార్ అలీ, ఆర్ డబ్ల్యూ ఎస్ (ఏ ఈ) వినయ్, ఉపసర్పంచ్ బూరుగుపల్లి రమేష్ , పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిన్నారుల కంటిచూపు పై మయోపియా పంజా ..

- నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవి శంకర్
- శంభునిపేట హైస్కూల్లో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

వరంగల్ ఈస్ట్, నవంబర్ 23 (జనంసాక్షి): ప్రస్తుత డిజిటల్ యుగంలో పాఠశాల విద్యార్థులు మొబైల్ ఫోన్ అధిక వాడకం వల్ల మయోపియా కు గురవుతున్నారని, వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరిండెంట్ డాక్టర్ రవిశంకర్ అన్నారు. జాతీయ మయోపియా అవగాహన సప్తాహం సందర్భంగా శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.. శిబిరం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్ల వినియోగం పెరగడం, ఆరుబయట ఆటలకు సమయం తగ్గడం, ఎక్కువసేపు దగ్గరి పనులు చేయడం తదితర కారణాలవల్ల పిల్లలలో మయోపియా రోజురోజుకు పెరుగుతున్నదని అన్నారు.. విద్యార్థుల రోజు వారి కార్యకలాపాలతో పాటు చదువుపై, ఏకాగ్రతపై ప్రభావం చూపే ఈ మయోపియాను నిర్లక్ష్యం చేస్తే కంటి పవర్ పెరిగి రెటీనా, గ్లాకోమా లాంటి తీవ్ర కంటి సమస్యలు వస్తాయని అన్నారు.వైద్య పరీక్షల అనంతరం కంటి ఆరోగ్యం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను.. కంటి ఆసుపత్రి వైద్యులు ప్రొఫెసర్ శ్రీకుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు..తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి రోజూ కనీసం రెండు గంటలపాటు ఆరుబయట



గడిపేలా ప్రోత్సహించడం, స్క్రీన్ సమయాన్ని నియంత్రించడం, సరైన వెలుతురులో చదివేలా చూడటం ద్వారా కంటి ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఖిలా వరం గల్ ఎంఈఓ వెంకటయ్య, ప్రధానోపాధ్యా యులు రఫీక్ అహ్మద్, ధర్మపురి రాజగోవిందు, కడుదుల, రాధాకృష్ణ, దేవులపల్లి శ్రీనాథ్, ఉపాధ్యాయులు, కంటి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

తేజాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం



నేరడిగొండ నవంబర్23(జనంసాక్షి): మండలంలోని తేజాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వసుంధర నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని,ఈ పథకం అర్హులైన కుటుంబాలకు భరోసా కల్పించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సోమన్న క్షీరగిరిపై అఖండజ్యోతి దర్శనం

- వేలాదిగా తరలిరానున్న భక్తులు



పాలకుర్తి, నవంబరు 23 (జనంసాక్షి): శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం గుట్టపై కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని 24న (నేడు) మంగళవారం గిరిప్రదక్షిణ, అఖండజ్యోతి భక్తులకు దర్శనం కానుంది. స్వామి వారిని దర్శించుకునేందుకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి గుట్టపై 2013లో అఖండజ్యోతి దర్శనం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక పెద్ద బౌలు ఏర్పాటు చేసి 2 క్వింటాళ్ల నూనె పోసి అఖండ జ్యోతి ప్రజ్వళన చేస్తారు. ఈ అఖండ జ్యోతి దక్షిణ భారత దేశంలో మూడు దేవాలయాలున్నాయి. వాటిలో కేరళలోని శభరిమలై, తమిళనాడులోని అరుణాచలం దేవాలయం, మూడోది తెలంగాణ లోని శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయం. ప్రతి ఏడాది కార్తిక పౌర్ణమి సందర్భంగా దేవాలయం లో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి అనంతరం అఖండజ్యోతిని వెలిగిస్తారు. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వం చెందుతారు. ఈ అఖండజ్యోతి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భక్తులు అత్యధిక హాజరవుతారని ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. గుట్ట పరిసర ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు సీఐ భరత్ సుమన్, ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు.

మధుమేహంపై అవగాహన.. ఉచిత ఆరోగ్య పరీక్షలు..



రెబ్బెన, నవంబర్ 23 (జనంసాక్షి): మధుమేహం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే అప్రమత్తమై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లయన్ విజయకుమారి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సోమవారం గోలేటిలోని ఎస్‌వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మధుమేహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. క్లబ్ అధ్యక్షుడు దీకొండ సంజీవ్ కుమార్ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ మధుమేహాన్ని ముందస్తుగా గుర్తించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించుకునే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక సేవలో భాగంగా క్లబ్ ద్వారా పేదలకు దుప్పట్ల పంపిణీ, కంటి పరీక్షలు, కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్, మహేందర్, మంజు సురేష్, మేఘన, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలి....

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు...



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనంసాక్షి): ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్ కు సిపిఐ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న అమీన్ పేట గ్రామ శివారులో సర్వేనెంబర్ 2532/56 లో 2 ఎకరాల 30 గుంటలు, సర్వేనెంబర్ 2532/ 57లో 2 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారన్నారు. ఈ భూమిని రెవెన్యూ అధికారులు 22 ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చారని ఈ ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుగులోతు నరసింహ, చంద్రుగొండ బుచ్చయ్య, చందుల కృష్ణమూర్తి, అడుప సత్తయ్య, జక్కుల కృష్ణయ్య, పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకే కాదు.. ఒంటరి పురుషులకూ పింఛన్ ఇవ్వాలి..

• ప్రజావాణిలో నలుగురు ఒంటరి పురుషుల వినతి.. కలెక్టర్‌కు వినతిపత్రం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):

ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం.. తమలాంటి ఒంటరి పురుషులను కూడా ఆదుకోవాలని నలుగురు వ్యక్తులు కోరారు. ఒంటరి మహిళలకు అందిస్తున్న తరహాలోనే ఒంటరి పురుషులకు సైతం సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన కుమారస్వామి, సాంబయ్య, లక్ష్మన్న, వీరస్వామి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. తాము ఒంటరిగా జీవనం సాగిస్తున్నామని, కుటుంబ పరమైన అండదండలు లేకపో వడంతో పాటు ఆదాయ వనరులు కూడా లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఒంటరి మహిళలకు ప్రభుత్వం సామాజిక భద్రతలో భాగంగా పింఛన్లు అందజేస్తున్నట్లుగానే, ఒంటరిగా జీవిస్తున్న పురుషులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వయస్సు, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి



తీసుకొని తమకు పింఛన్లు మంజూరు చేస్తే కనీస జీవన అవసరాలు తీర్చుకునేందుకు ఆసరాగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ప్రజా వాణి కార్యక్రమంలో ఒంటరి పురుషు లకు పింఛన్లు కల్పించాలంటూ నలుగురు వ్యక్తులు ఒకేసారి వినతిపత్రం సమర్పించడం ప్రత్యే కంగా నిలిచింది. తమ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

• మ్రున్సిపల్ కౌన్సిలర్ సొదరపెల్లి సంపత్ రాజ్



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 23 (జనంసాక్షి) : అర్హులైన ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం యొక్క ప్రభుత్వలక్ష్యమని9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సొదరపెల్లి సంపత్ రాజ్ అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధి లోని చాగల్ లో ఇప్పటివరకు ఎంతమంది లబ్ధి దారులు నమోదు చేసుకున్నారనే వివరాలను మున్సిపల్ కౌన్సిలర్ సొదరపెల్లి సంపత్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి రికార్డుల ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదుచేసుకోని అర్హులైన కుటుంబ సభ్యులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చాగల్లు రైతు వేదిక వద్దకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.ఒక్క అర్హులైన కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి ఇంటి కి భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇది కేవలం ఒక బీమా పథకం మాత్రమే కాదని ఆపద సమయంలో కుటుంబాని కి అండగా నిలిచే గొప్ప భరోసా అని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో అధికారులు ప్రజాప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

పాలకుర్తి, నవంబరు 23(జనంసాక్షి) :



మండలంలోని ఈరవెన్ను గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ గాదరి కుమారస్వామి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీబీజీరాంజీ ఉపాధి హామీ పథకం రెండు కిలో మీటర్ల మేర ఫారేషన్ రోడ్డు పనులు చేపడుతు న్నట్లు తెలిపారు. రోడ్డు పనులు చేపట్టేందుకు ఇరువైపుల జంగల్ కటింగ్ చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించేందుకు ప్రభుత్వాలు వీబీజీరాంజీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, ఉపసర్పంచు గోనె అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

• ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):



ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాది వాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలకు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. ఫిర్యాదుల వివరాలను తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై చట్టపరిధిలో నిష్పక్షపాతం గా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందిం చడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ఘనంగా సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు

•వృద్ధులకు దుప్పట్ల పంపిణి

కౌటాల నవంబర్ 23 (జనంసాక్షి):



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని ముత్తంపేట్, మొగడ్ ధగడ్, తాటిపల్లి, శీర్వ గ్రామాల్లో సోమవారం ఉదయం నగర సంకిర్తన తో భజన పాటలు పాడు కుంటు శోభ యాత్ర చేశారు.అనంతరం కర్పూర హోమం లో మహిళా భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. సాయంత్రం 7గంటలకు ఒక గంట పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. హారతి అనంతరం కేక్ కటింగ్ చేశారు.101 జన్మదినం సందర్భంగా 101మంది వృద్దులకు దుప్పట్ల పంపిణి చేశారు.కార్యక్రమం లో సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

•జిల్లా కలెక్టర్‌కు స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం వినతి



నిర్మల్ టౌన్ నవంబర్ 23 (జనంసాక్షి): జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో పలు సమస్యలను ప్రస్తావించారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సంఘ భవనం నిర్మించాలని, దివ్యాంగుల అభివృద్ధి కమిటీని తరచూ సమావేశపరిచి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. 2డీఎఫ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సదరం సర్టిఫికెట్ల జారీలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై విచారణ జరిపించాలని, సదరం సిబ్బంది పనితీరు, ప్రవర్తనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. , ప్రభుత్వ ఆసుపత్రి మధ్య సమన్వయం పెంచి సదరం సరెండర్ ప్రక్రియ, కార్డుల జారీని వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి నెలా దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని, ఖానాపూర్ పట్టణ దివ్యాంగుల చేయూత పెన్షన్లు బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలని కోరారు. ఇటీవల ఎంపికైన 38 మంది దివ్యాంగులకు రెట్రోఫిట్టెడ్ వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు త్వరగా అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష

• ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.



నస్పూర్ నవంబర్ 23 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే పాఠశాలలో విద్యాబోధన ఏ విధంగా కొనసాగుతోంది,విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారి చదువులు,ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం,మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అంది స్తున్నారా,భోజనం నాణ్యత ఎలా ఉంది,విద్యార్థులకు సరిపడా పౌష్టికాహారం అందుతోందా అనే వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యం,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూ డదని స్పష్టం చేశారు.నాణ్యమైన విద్యను,పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించడం బాధ్య తగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ధరణి మధుకర్, స్థానిక కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డి,కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

కొంతమంది నిర్ణయం కాదు 4 వేల మంది ప్రజల గళం

• హై-లెవెల్ వంతెనే మా ఏకైక డిమాండ్

సిర్పూర్ (టి) నవెంబర్ 23 (జనంసాక్షి):



తాము అభివృద్ధి పనులను గానీ, కల్వర్టు నిర్మాణాన్ని గానీ అడ్డుకోవడం లేదని, కేవలం ప్రజాధనం వృథా కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మండలంలోని చీలపల్లి, మాలిని, మేడిపల్లి, లింబూ గూడ, రావణ్‌పల్లి గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇక్కడ నిర్మించ తలపెట్టిన కల్వర్టు వల్ల వరదల సమయంలో ప్రయోజనం ఉండదని, పైగా ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకుం టున్నామని ఎవరూ అపార్థం చేసుకోవద్దు. ఇది కొంతమంది వ్యక్తుల నిర్ణయమో, కొద్దిమంది అభిప్రాయమో కాదు ఈ నాలుగు ఊర్లకు చెందిన దాదాపు 4,000 మంది ప్రజల చిరకాల ఆకాంక్ష అని వారు పేర్కొన్నారు. తాత్కాలిక కల్వర్టుల స్థానంలో, వర్షాకాలం వరదలను పూర్తిగా తట్టుకునేలా హై-లెవెల్ వంతెన నిర్మించడమే తమ ప్రాంతానికి ఏకైక శాశ్వత పరిష్కారమని గ్రామస్తులు తేల్చిచెప్పారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి 4,000 మంది ప్రజల మనోభావాలను గౌరవించి, హై-లెవెల్ వంతెన నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో అధిక లాభం

వ్యవసాయ అధికారి మండ రాజకుమార్



ఎల్కతుర్తి నవంబర్ 23 జనం సాక్షి ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గోపాల్ పూర్ శాంతి నగర్ మూడు గ్రామాల రైతులు కోతుల నడుమ రైతు వేదికలో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బీటిల్ రీజన్ సొల్యూషన్ పైలెట్ ప్రాజెక్ట్ వారు రైతులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా,ప్రాజెక్ట్ ఆఫీసర్ వర్ణ సింధు బీటిల్ రిజన్ సొల్యూషన్ ప్రతినిధులు హాజరై మాట్లాడుతూ, బయోచర్ చేసుకోవడం వలన నేలలో సేంద్రీయ కర్బనశీతో పాటు తేమ శాతం పెరుగుతుందని తెలియ చేశారు బయోచర్‌ని ఎలా తయారు చేయాలో క్షేత్ర ప్రదర్శనలో రైతులకు చూపించారు పంట కోసిన తర్వాత పంట వర్థాలను ఉపయోగించి చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని ఈ సందర్భంగా తెలియచేశారు . ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మండ రాజకుమార్ . ఏ ఈ వో సానియా,ప్రాజెక్ట్ మేనేజర్ సింధు సమన్వయకర్తలు రామారావు,రఘు, సాయికిరణ్, తిరుపతి, లత, రజిత కోతులనడుమ సర్పంచ్ లింగయ్య, ఉపసర్పంచ్ శ్రీను,శాంతినగర్, గోపాల్ పూర్ గ్రామాల రైతులు ఫాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల, నవంబర్ 23(జనం సాక్షి):పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.సోమవారం మండలంలోని కొత్తపేట, రామచంద్రపురం, చింతకుంట రామయ్యపల్లి, ఏలేటి రామయ్యపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, లబ్ధిదారులకు బీమా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీఓ జయశ్రీ, ఆయా గ్రామాల సర్పంచులు ఉమ్మనబోయిన పద్మ, గాజే హేమలత, మటిక సుజాత, కొడారి అశోక్, గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, కొడారి ఓదెలు, పార్లపల్లి రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్, నాయకులు పింగిలి జ్యోతి, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్, చిలుకల రాయ కొమురు, గడ్డం కొమరయ్య, కట్కూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎర్రబెల్లి



దేవరుప్పుల, నవంబర్ 23 (జనం సాక్షి): దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొబ్బలి అబ్బయ్య ఇటీవల మృతి చెందగా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతోజు కృష్ణమూర్తి గండిపల్లి యాకయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

మొరశీ లారీ, ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



ఎల్క్ తుర్తి నవంబర్ 23 జనం సాక్షి ఎల్కతుర్తి గ్రామ శివారులోని పోలీసులు పెట్రోలింగ్ చేస్తుశీడగా సమాచారం మేరకు తురకదానికుంట లో నుండి అక్రమంగా మొరం తరలిస్తుశీడగ టిప్పర్ (లారీ)ని పట్టుకుని గుండాల వంశీ కుమార్, నిరటి లక్ష్మణ్ అను వారిపై అక్రమంగా మట్టిని తరలిస్తుండగా ఈ మేరకు ఇద్దరు వ్యక్తుపైన కేసు నమోదు చేయడమైనదనీ .వారితో పాటు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మంద రంజిత్‌లు కొన్ని రోజులనుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూన్నారన్న నే రుజువు కావడంతో. వారిని అదుపూ లో కి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారావు ఏ ఎస్సై శంకర్ తెలిపారు.

మహిళలు, పిల్లల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

మహిళా కమిషన్ సభ్యురాలు రాధాభాయి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): మహిళల సంక్షేమం, భద్రతతో పాటు 18 సంవత్సరాల లోపు బాలికల రక్షణ, హక్కుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు రాధాభాయి సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సందర్శించి, మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస, వేధింపుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలతో పాటు 18 సంవత్సరాల లోపు బాలికల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, బాలికలపై లైంగిక వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాలికలు ఆపదలో ఉన్నప్పుడు తక్షణ సహాయం అందించి, వారికి అవసరమైన రక్షణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలు కల్పించాలని తెలిపారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, కౌన్సెలింగ్, వైద్య, న్యాయ సహాయం, వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ బాధిత మహిళలు, బాలికలకు అందిస్తున్న సేవలు, కేసుల నిర్వహణ, సంబంధిత శాఖల సమన్వయంతో అందిస్తున్న సహాయంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం, తగిన రక్షణ కల్పించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మహిళలు, బాలికలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి కేసును ప్రాధాన్యతతో తీసుకొని బాధితులకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి, మహాదేవపూర్ సీడీపీఓ రాధిక, డీసీపీయూ, డీహెచ్‌ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా బాండ్ల పరిశీలన ప్రక్రియ

బాధితులు నిర్ణీత తేదీల్లో హాజరుకావాలి: వరంగల్ సీపీ ఎన్.శ్వేత

వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాల్‌లో ప్రత్యేక కేంద్రంఏర్పాటు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనం సాక్షి) : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాండ్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ తెలిపారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బాండ్ల పరిశీలన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా వరంగల్ కేంద్రం పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు జిల్లాలకు చెందిన అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ లోని రాణి రుద్రమదేవి హాల్‌లో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రక్రియ 25-11-2026 నుంచి 12-04-2027 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. బాధితులు తమ ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా పాస్‌బుక్‌తో పాటు సంబంధిత ఇతర పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. బాధితులు అందుబాటులో లేని పక్షంలో వారి కుటుంబ సభ్యులు, నామినీలు లేదా చట్టబద్ధ వారసులు సంబంధిత పత్రాలతో హాజరుకావచ్చని తెలిపారు.అగ్రిగోల్డ్ బాధితులందరూ ఈ విషయాన్ని గమనించి, తమ మండలానికి కేటాయించిన తేదీలను ముందుగానే తెలుసుకొని, అవసరమైన అన్ని ఒరిజినల్ పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఇన్స్పెక్టర్ .హరికృష్ణ (87126-85137)ను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత విజ్ఞప్తి చేశారు.

మోడీ వినాశనకర విధానాలతో సంక్షోభంలో రైతాంగం

ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటు ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో నిరసనలు



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 23 (జనం సాక్షి): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశనకర విధానాల వల్ల దేశీయ వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్, అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో రైతు సంఘాల జిల్లా బాధ్యుల సమావేశం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పంటలు పండించి సమాజ మనుగడకు అవసరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తున్న రైతులను కేంద్ర ప్రభుత్వ విధానాలు ఆత్మహత్యల వైపు నెట్టివేస్తున్నాయని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రైతుల రుణాలను మాఫీ చేయడానికి ముందుకు రాని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారీ వర్గాలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తూ దేశ సంపదను వారికి కట్టబెడుతోందని మండిపడ్డారు. ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఐదేళ్ల క్రితం చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. పైగా రైతులకు నష్టం కలిగించే విద్యుత్, విత్తన చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడి పంటల దిగుబడులు తగ్గిపోయాయని, పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, కొత్త పథకాన్ని తీసుకురావడం, పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం ద్వారా కూలీలు, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు రైతు సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతులు, కార్మికులు, కూలీలు, ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నవంబర్ 26న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు చుక్క మొగిలి (ఏఐకేఎస్), సుధమల్ల భాస్కర్ (ఏఐకేఎస్ఎస్), జిల్లా నాయకులు ఊరటి హంసల్ రెడ్డి (తెలంగాణ రైతు సంఘం), మైదం పాణి (ఏఐయూకేఎస్), ఐతమ్ నాగేష్ (ఏఐకేఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

బాలలకు కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపు కలెక్టరేట్‌లో బాలల దినోత్సవ వేడుకలు
వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు
సీసీఐల్లో బాలలకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): విద్యార్థులు భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారిలోని ప్రతిభను వెలికితీసి, సమగ్ర అభివృద్ధికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా నిర్వహించే బాలల దినోత్సవ వేడుకలు సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా జరిగాయి. జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలోనే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

బాలలకు విద్య, వైద్యం, రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్లలో (సీసీఐ) ఆశ్రయం పొందుతున్న బాలలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన ఆహారం, విద్య, వైద్యం, వసతి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, అక్కడి బాలల భవిష్యత్తు, సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి మాట్లాడుతూ బాలలు విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకొని భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పరికె సుధాకర్, ఆర్డీఓ హరికృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డీసీపీఓ వెంకటస్వామి, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మచ్చ కొమురయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు



టేకుమట్ల నవంబర్ 23 జనంసాక్షి టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గ్రామానికి చెందిన మచ్చ కొమురయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు హాజరయ్యారై ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కొమురయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మచ్చ సర్వోత్తమ్ కుటుంబ సభ్యులు మచ్చ సారయ్య మచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొడ్రాయి నిర్మాణానికి రూ.లక్ష విరాళం

అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఔదార్యం



గీసుకొండ మండలం నవంబర్ 23, (జనం సాక్షి) గీసుకొండ నవంబర్ 23: గీసుకొండ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గట్టు కింద పల్లెలో బొడ్రాయి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకురాలు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాంపూర్ గ్రామానికి చెందిన గీసుకొండ సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్‌కు లక్ష రూపాయల నగదును అందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్లు తెలిపారు. బొడ్రాయి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్, వార్డు సభ్యులు యాగోని రజనీకాంత్, తుప్పరి ఉదయ్, చిరంజీవి, బిక్షపతి, పాకనాటి మధు, సాయిలి మధు, బోయ అశోక్, దొడు రాజేష్, బోడ హరి నాయక్, బాదావత్ లాల్ సింగ్, సాయిలి నరేందర్, ఉపసర్పంచ్ పులి సూరయ్య, పులి కోర్నేలు, పులి సుధాకర్, పులి రవి, చిలుపురి రవి, పులి రవీందర్, పులి శంకర్, పులి మల్లయ్య, పులి రాజేష్, పులి రాజు, పులి చిరంజీవి, పులి రమేష్, పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే 930పిపై భగ్గుమన్న కొడకండ్ల

వంటావార్పుతో 6వ రోజు ఉధృతమైన ఉద్యమం
ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం జాతీయ రహదారిపై బైఠాయించిన జేఏసీ నాయకులు,ప్రజలు
రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన గళం
రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కొడకండ్ల,నవంబర్23(జనం సాక్షి): కొడకండ్ల మండల కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ (జేఏసీ) ఆధ్వర్యంలో సాగుతున్న పోరాటం 6వ రోజు మరింత ఉధృతమైంది. ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధుల మొండి వైఖరిని నిరసిస్తూ జేఏసీ నాయకులు, గ్రామస్తులు, యువత సోమవారం కొడకండ్లలోని జాతీయ రహదారి ఎన్.హెచ్-930 పి పై బైఠాయించి వినూత్నంగా 'వంటావార్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు జాతీయ రహదారిపైకి చేరుకుని,రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొడకండ్ల టౌన్ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలిరావడంతో జాతీయ రహదారిపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఆందోళన విరమించాలని కోరినప్పటికీ జేఏసీ నాయకులు,ప్రజలు ససేమిరా అనడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.శాంతి యుతంగా తమ హక్కు కోసం పోరాడుతుంటే ప్రభుత్వం అక్రమంగా అడ్డుకోవడం దారుణమని మండిపడ్డారు. కొడకండ్ల టౌన్‌లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని ప్రభుత్వం నుంచి స్పష్టమైన అధికారిక ప్రకటన వచ్చే వరకు తమ పోరాటం ఆగదని,రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని వారు స్పష్టం చేశారు.

కార్తీక సోమవారం కాలేశ్వరంలో భక్తుల రద్దీ



కాళేశ్వరం , నవంబర్ 23 , (జనం సాక్షి). జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల సందడి కనిపించింది. సూర్యోదయానికి పూర్వమే పవిత్ర త్రివేణి సంగమంలో స్నానం ఆచరించిన భక్తులు నదిలో దీపాలు వదిలి ఆదిముక్తేశ్వర ఆలయ ప్రాంగణంలోని బాలాలయానికి చేరుకున్నారు. అనంతరం బాలాలయంలో దర్శనము ఆదిముక్తేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేసుకొని ఉసిరిక చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో బాలాలయం సందడిగా మారింది. క్యూలైన్లలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ అధికారులు దర్శనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. పంచరత్నాల సందర్భంగా ప్రతిరోజు ఉదయాన్నే ఆలయ అర్చకులు మేళతాళాలతో గోదావరి నదికి వెళ్లి పవిత్ర జలాన్ని తీసుకొని వచ్చి అది ముక్తేశ్వర స్వామికి అభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నదీ జలాలను తీసుకువచ్చే కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య పాల్గొన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు పాలు పంపిణీ చేశారు . ఆలయ ఈఓ మహేష్ , సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజు సాయంత్రం త్రివేణి సంగమం వద్ద జరుగుతున్న గోదావరి నదీ హారతి ప్రాంతం వద్ద భక్తుల సందడి కనిపించింది. రాత్రి ఆకాశదీపము అనంతరం సహస్ర దీపాలంకరణలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ మహా పాదయాత్ర

కరీంనగర్‌కు తరలివెళ్లిన బీజేపీ ఆత్మకూర్ నాయకులు



దేశంలో సార్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ)పై కాంగ్రెస్ పార్టీ, ఇండీ కూటమి చేస్తున్న ప్రచారాలపై ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న నేపథ్యంలో, ఈ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర కు మద్దతుగా తరలి వెళ్లడం జరిగింది తరలివెళ్లిన వారిలో చౌళ్ళపెల్లి సర్పంచ్ మోరె రాజేశ్వర్ రావు జిల్లా నాయకులు ఇర్సడ్ల సదానందం సుకునే విజయ్ ఏదులాపురం శ్రావణ్ కుమార్ పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మామునూరు శ్రీనివాస్ రవ్వ శివప్రసాద్ పీసాల సాంబయ్య వజ్ర రవికుమార్ జక్కుల మహేందర్ రాచర్ల నరేష్ ముద్దర గోపాల్ ఊగ సాయి కృష్ణ అల్లి మహేందర్ కోలగాని సుధాకర్ వాడికారి రాజు బూర దశరథం పిట్టల స్వామి కైలాసపతి యాద కుమార్ కుక్కముడి కిరణ్ మాదిరెడ్డి సురేందర్ పోగుల యాదగిరి జిల్లెల్ల రజనీకాంత్ పెండ్యాల సునీల్ రెడ్డి బలాభద్ర దినేష్ కందికొండ ప్రవీణ్ పెండ్లి రమణ పోగుల రత్నాకర్ సాయిరామ్ నితిన్ కిరణ్ కరుణాకర్ రాజు భాస్కర్ రామకృష్ణ రమేష్ సాంబయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోజుకు రూ.307లను ప్రభుత్వం అందిస్తోందని ఈ అవకాశాన్ని గ్రామంలోని కూలీలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాదావత్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్ర నాగరాజు, బాదావత్ వీరు, రవి, బద్రు, దేవా, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ
నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్క అశోక్



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): మృతుడి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మంచాల పురుషోత్తం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జల్లి సర్పంచ్ యాట సుధాకర్, నాయకులు జక్క కట్టయ్య, కొర్ర మోహన్, మంచాల భాస్కర్, అంబాల ప్రవీణ్, మంచాల భరత్, పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి
కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): సమస్య పరిష్కారం కోరుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 65 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుష్కరాలకైనా గోదావరి రోడ్డుకు మోక్షం కల్పించండి
15 ఏళ్లుగా రోడ్డు నిర్మాణానికి అడ్డంకులా..? బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్



కాళేశ్వరం , నవంబర్ 23 , (జనం సాక్షి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం స్థానిక బస్టాండ్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు గోదావరి రోడ్డు నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుంది అని మహాదేవపూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా ఈ రహదారి నిర్మాణానికి కొందరు నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారు అని సమస్యకు పరిష్కారం చూపడంలో పాలకులు, సంబంధిత అధికారులు ఎందుకు విఫలమవుతున్నారు అని ఆయన ప్రశ్నించారు. గ్రామానికి ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గానికి కనీసం డ్రైనేజీ సౌకర్యం కూడా లేకపోవడం పాలకుల అభివృద్ధి పనితీరుకు అద్దం పడుతోంది అని ప్రతి పుష్కరాల సమయంలోనూ, ప్రతి అభివృద్ధి హామీలోనూ రహదారుల ప్రస్తావన ఉండడం.. కానీ కాళేశ్వరంలోని ఈ కీలక రహదారి మాత్రం నిర్లక్ష్యానికి గురవడం ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది అని అన్నారు. వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, భక్తులు, ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి నిర్మాణం ఎందుకు ముందుకు సాగడం లేదు..? ఒక్కరిద్దరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజలకు ఉపయోగపడే రహదారి నిర్మాణాన్ని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? అని అన్నారు. స్థానిక మంత్రి అధికార పార్టీ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజా అభివృద్ధిని పణంగా పెట్టడం ఏంటి.? అని ప్రశ్నించారు.పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది అని ఇలాంటి సమయంలో అత్యంత కీలకమైన గోదావరి రహదారిని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తే భక్తులు, స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులకు బాధ్యత ఎవరిది? పుష్కరాల అభివృద్ధి పేరుతో హామీలు ఇవ్వడం కాదు.. ప్రజలకు ఉపయోగపడే పనులను ఆచరణలో చూపించాలి అని అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి, తక్షణమే రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ పనులు చేపట్టాలి అని పుష్కరాల నాటికైనా ఈ రహదారికి మోక్షం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం, స్థానిక మంత్రి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ నాయకత్వం కోసం తెలంగాణ ప్రజల ఎదురుచూపు
యువత సెల్‌ఫోన్ పక్కనపెట్టి.. శారీరక శ్రమకు ప్రాధాన్యమివ్వాలి మాటలతో కాలయాపన కాదు.. ఇచ్చిన హామీలను అమలు చేయాలి
కరువు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వానికి పట్టదా? కాంగ్రెస్ పాలనపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ధ్వజం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): యువత సెల్‌ఫోన్లకు బానిసలుగా మారకుండా శారీరక వ్యాయామం, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సూచించారు. నిత్యం వాకింగ్, వ్యాయామం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని, ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ స్టేడియం, జయశంకర్ పార్కుల్లో ఉదయం వాకింగ్ చేస్తున్న ప్రజలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రామస్వామి నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డితో కలిసి వాకింగ్ చేస్తూ ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి యువత, నిరుద్యోగులకు పోటీ పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడే కరెంట్ అఫైర్స్ పుస్తకాలను అందజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి హన్మకొండ సభ హెచ్చరిక

ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. నిన్న హన్మకొండలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక మాత్రమేనని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు సహా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం విమర్శలు, ప్రతి విమర్శలు, మాటలతోనే కాలం గడుపుతోందని మండిపడ్డారు. పాలన అంటే ప్రత్యర్థులపై విమర్శలు చేయడం కాదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమేనని హితవు పలికారు.

కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ తెచ్చిన కరువు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, గతి తప్పిన పాలన కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని గండ్ర ఆరోపించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, రేవంత్ రెడ్డి పాలన తెచ్చిన కరువని ఘాటుగా వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సాగునీరు అందక, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను గుర్తించి తక్షణమే సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు

లక్ష కోట్లు, 90 సీట్లు అంటూ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలు ఆచరణలో సాధ్యమయ్యేవి కావని గండ్ర వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వం కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను ప్రజలు నేడు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలన్నా, సంక్షేమ పాలన కొనసాగాలన్నా కేసీఆర్ నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభం

ప్రభుత్వానికి మిగిలిన 500 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గండ్ర ప్రస్తావించారు. ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాజకీయ విమర్శలను పక్కనపెట్టి రైతులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ములుగు జిల్లా కేంద్రంలో రూ.5.50 కోట్ల సెంట్రల్ డివైడర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, నవంబర్ 23(జనంసాక్షి). జిల్లా కేంద్రంలో రూ.5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సెంట్రల్ డివైడర్ అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చేపట్టనున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, మున్సిపల్ కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దమ్ముంటే వరంగల్ పశ్చిమలో పోటీ చేయ్

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పులపాలు గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారు

గత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో బయటపెట్టిన ఎమ్మెల్యే నాయిని

వరంగల్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? కేటీఆర్‌కు నాయిని సవాల్.



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి) :బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ వంద అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రజలు వందసార్లు ముక్కు నేలకు రాసినా ఆయనను క్షమించే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన కొబ్బరికాయలు కొట్టడం, శిలాఫలకాలు వేయడానికే పరిమితమైందని, నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆ పార్టీని ఎందుకు ఓడించేవారని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని తెలిపారు. ఇందుకు కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ. 20 కోట్లతో పిల్లర్లు, స్లాబ్ పనులు చేపట్టి నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిందని, నిర్మాణ నాణ్యతపై ఎన్ఐటీ నిపుణులతో పరిశీలన చేయించాల్సి వచ్చిందని వివరించారు. భవనం పటిష్టత కోసం మరో రూ. 10 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధుల వినియోగంపై అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని తెలిపారు.మీ హయాంలో జరిగిన అభివృద్ధిపై మీకు నమ్మకం ఉంటే కేటీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ విసిరారు ఎమ్మెల్యే నాయిని.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించలేకపోయారని విమర్శించారు. నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థపై సరైన సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో కీలక ముందడుగు వేసిందని, టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, స్థల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని వెల్లడించారు. కాళోజీ కళాక్షేత్రం రెండో అంతస్తులను కమర్షియల్ కాంప్లెక్స్‌కు అద్దెకు ఇచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవోలు జారీ చేసిందని గుర్తుచేశారు. అప్పుల తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో కూడా చైర్మన్ గుండు సుధారాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డిడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, హనుమకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల పెంపునకు క్షేత్రస్థాయి పరిశీలన

విద్యా ప్రమాణాల మెరుగుదలకు పీఓ ప్రత్యేక దృష్టి

స్టీమ్ 60 కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



ఏటూరునాగారం, నవంబర్ 23(జనంసాక్షి). గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలోని అభ్యాస సామర్థ్యాలను గుర్తించి మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆయన జనగామ జిల్లాలోని పలు గిరిజన సంక్షేమ విద్యాసంస్థలను, హనుమకొండలో నిర్వహిస్తున్న స్టీమ్ -60 కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, స్టేషన్ ఘన్‌పూర్ బాలుర ప్రాథమికోన్నత పాఠశాల, నర్మెట్ట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లను సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యాస విధానాన్ని పరిశీలించి, పాఠ్యాంశాలపై వారి అవగాహన, చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సందేహాలు, అభ్యాస అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హనుమకొండలోని బలసముద్రంలో నిర్వహిస్తున్న స్టీమ్-60 కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. కార్యక్రమం ద్వారా అందిస్తున్న అభ్యాస అవకాశాలు, విద్యార్థుల భాగస్వామ్యం, వారి ఆసక్తిని పరిశీలించారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, ఆచరణాత్మకంగా నేర్చుకుంటూ తమలోని సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ, ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి, ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించేలా బోధనా విధానాలను మెరుగుపరచాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పీఓ స్పష్టం చేశారు.

మండల టాపర్ జంబుల సౌమిత్‌కు రూ.10 వేల నగదు పురస్కారం

-విద్యార్థి ప్రతిభను ప్రోత్సహించిన శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ



చిట్యాల, నవంబర్ 23(జనం సాక్షి): పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిన జూకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జంబుల సౌమిత్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ఘనంగా సత్కరించింది. విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంస్థ పరకాల మేనేజర్ అమరావతి రాజు రూ. 10,000 నగదు బహుమతిని సౌమిత్‌కు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలగొండ సంధ్య తిరుపతి, ఉపసర్పంచ్ అమీర్ సోహైల్ మాట్లాడుతూ.. సౌమిత్ విజయానికి పునాది వేసి, సరైన మార్గదర్శనం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విశేష కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెరుగుతాయని, సౌమిత్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో సౌమిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ ప్రతినిధులు అల్లం రాజు, మొర్రి సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు రాధికా రాణి, మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప, రూపశ్రీ, రఫీ, రవీందర్, శ్రీనివాస్, యోగానంద చారి, భాస్కర్, రామకృష్ణ, గ్రామ పెద్దలు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్



గూడూరు,నవంబర్ 23 (జనంసాక్షి): 365 కరువు మండలాలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు కరువు నివారణ చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ఎంసిపిఐ (యూ)జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు.ఎంసిపిఐ (యూ)పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం గూడూరు మండల కేంద్రంలోని చెందును చెరువు,కోడి చెరువు, బొంబాయికుంట,కొత్త కుంట,తదితర ప్రాంతాలలో బీడుగా ఉన్న వ్యవసాయ భూములు,అక్కడక్కడ వేసినటువంటి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈసందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 365 కరువు మండలాలను ప్రకటించినప్పటికీ నేటి వరకు రైతులను ఆదుకోకుండా కరువు నివారణ చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలోని 18 మండలాలను కరువు జాబితాలో చేర్చి రైతులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేసి,కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న వ్యవసాయ కార్మికులను పేద ప్రజలకు విజిజిరామ్ జి ఉపాధి హామీ పథకం 200 రోజుల పని దినాలకు పెంచి, రోజుకు రూ.600 చొప్పున చెల్లించి,పనులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పౌరసరఫరాల చౌక ధరల డిపో నుండి ప్రజలకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు సబ్సిడీ పైన అందించాలని అన్నారు.కరువు మండలాలు ప్రకటించి ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్,గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి,జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య,బానోత్ లాలు,తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఉన్నట్టా లేనట్టా

ఎమ్మార్పీఎస్ నాయకులు రామ్ రామ్ రాంచందర్ మాదిగ



టేకుమట్ల నవంబర్ 23 జనంసాక్షి టేకుమట్ల మండలంలోని ఆధార్ కేంద్రాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ పేరుకే ఆధార్ కేంద్రం ఎప్పుడూ తెరిచింది లేదు చిట్యాల మొగుళ్లపల్లి కి వెళ్తున్న వినియోగదారులు తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న అధికారుల పర్యవేక్షణ కరువు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రం పేరుకే ఉన్నట్లుందని ఎప్పుడు తెరిచింది లేదని వారు అన్నారు ఆధార్ కేంద్రం ఏర్పాటు జరిగితే చిట్యాల మొగుళ్ళపెల్లికి వెళ్లే అవసరం లేకుండా టేకుమట్లలోనే ఆధార్ పనులు పూర్తి అవుతాయని ఆశపడిన అవి అడియాసలు అయినాయి ఆధార్ కేంద్రం మూడు నల్ల ముచ్చటయ్యింది అని ఆవేదన వ్యక్తం చేశారు ఆధార్ కేంద్రం ఎప్పుడు మూసి ఉండటం మూలంగా మళ్లీ చిట్యాల మొగుళ్లపల్లికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని తాహసిల్దార్ కార్యా లయ ఆవరణలో ఆధార్ కేంద్రం ఉన్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా నిర్వాహకులు ఇష్టారితిన వ్యవహరిస్తున్నారని ఇకనైనా అధికారులు స్పందించి ఆధారం కేంద్ర నిర్వాహకుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ అక్కల రాజయ్య మాదిగ రేణిగుంట్ల శంకర్ మాదిగ మండల నాయకులు ఇల్లందుల శంకర్ మాదిగ మచ్చ పైడి మాదిగ మచ్చ రాములు మాదిగ అంబాల సారయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

పరకాల బిఆర్ఎస్ పార్టీ నేతల్లో మొదలైన గుబులు

జన చైతన్య సభలో మాజీ ఎమ్మెల్యే చల్లా పేరు పలకని కేటీఆర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి) : పరకాల బిఆర్ఎస్ పార్టీ నేతల లో గుబులు మొదలైంది ఆదివారం హనుమకొండ నగరంలో కేటీఆర్ జన చైతన్య సభలో కనీసం సభ మొత్తం ముగిసేసరికి ఒకసారి కూడా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేరు పలకక పోయేసరికి అంతర్మాదనం తో పరకాల బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తలలు పట్టుకుంటూ గుబులు చెందుతున్నారు అసలు పరకాల బి.ఆర్ఎస్ పార్టీ లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి అంతర్గత విభేదాలే కేటీఆర్ సభలో చల్లా ధర్మారెడ్డి పేరు తీయకపోవడానికి కారణమా. ! అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. చల్లా ధర్మారెడ్డి నేతృత్వంలో సీనియర్ నేత గౌరు తిరుపతిరెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేర్చాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున జన చైతన్య సభ ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన చల్లా ధర్మారెడ్డి పేరు కేటీఆర్ పలకకపోవడంతో నిరుత్సాహంగా పరకాల బి.ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వెనుదిరిగి వెళ్లినట్లు పలువురు నేతలు వాపోతున్నారు.

బిజెపైఎం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన యర నాగరాజు



మొగుళ్లపల్లి, నవంబర్ 23(జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపైఎం మండల కమిటీ ఎన్నికల్లో మెదరమెట్ల గ్రామానికి చెందిన యార నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా యార నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన జిల్లా, మండల నాయకులకు, తనకు సహకరించిన తోటి కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, యువతను సంఘటితం చేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ తనకు అప్పగించిన పదవికి తగిన న్యాయం చేస్తానని నాగరాజు తెలిపారు.

ప్రజల్లో పర్యావరణ చైతన్యం నింపిన శ్రీ సాయి ప్రశాంతి విద్యార్థులు



దేవరుప్పుల, నవంబర్ 23 (జనం సాక్షి): ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యతిరేక నినాదాలతో ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, పేపర్ బ్యాగులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, శోభ, మానస, రజిని, నీరజ, ఉమా శేషు, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి

చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): భూముల రీ సర్వేకు గ్రామాల్లోని రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు.సోమవారం మండలంలోని లింగాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే విషయమై జిల్లా ఏడీ శ్రీనివాసులుతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలోని రైతులు ప్రతి ఒక్కరూ భూముల రీ సర్వేకు వచ్చే అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు. అలాగే భూముల రీ సర్వేకు సంబంధించిన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, సర్పంచ్ పురం అనిత రాంబాబు, గిర్దావర్ మహమ్మద్ రషీద్, జిపిఓ రవీందర్, వార్డు సభ్యులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, మండల సర్వేయర్, లైసెన్సు సర్వేయర్లు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట శివారులో పేకాట స్థావరంపై దాడి

ముగ్గురి అరెస్ట్, నలుగురు పరారీ -- రూ.800 నగదు స్వాధీనం



చిట్యాల, నవంబర్ 23(జనం సాక్షి): చిట్యాల మండలం నవాబుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో సోమవారం పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న పర్లపల్లి అశోక్, పర్లపల్లి రాజు, కల్వల సురేష్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.800 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన చిలుముల రాజు, ఈసంపల్లి రాములు, కలికోట సాంబయ్య, పర్లపల్లి సాంబయ్యలు పరారయ్యారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని ఆయన ప్రజలను కోరారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని అమీనాబాద్, ఎల్లాయగూడెం, పాపయ్యపేట, తిమ్మరాయిని పహాడ్, భోజేర్వు గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం లేకుండా తీసుకురావాలన్నారు. ప్రభుత్వ మద్దతు ఏ గ్రేడ్ ధర రూ.2 వేల 461 ప్రభుత్వ బోనస్ 500 , సాధారణ రకం ధర రూ.2వేల 441 ప్రకారం అందించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ సిద్ధన రమేష్, సొసైటీ డైరెక్టర్లు మంద యాకయ్య గౌడ్, మండల నాయకులు రవీందర్, సొసైటీ డైరెక్టర్లు ఊరుగొండ లింగస్వామి, బొంపల్లి ప్రసాద్, మంద సోమయ్య, అంబాల రవి, రాదరపు భిక్షపతి, పెంతల రమ, జోరు వీరయ్య, భూక్య నీల, పానుగంటి వీరమ్మ, దరావత్ భద్రు, సర్పంచ్లు దార రంజిత్, జినుకల కనకమల్లు, బోడ రవి, జాటోత్ పట్టి, బోడ వీరాసింగ్, కుసుమ సతీష్, ఉప సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు బండి హరీష్, ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు పానుగంటి కొమరయ్య, లింగాల సారంగం, భిక్షపతి, పెద్ద బోయిన ఎల్లయ్య, బానోతు రవి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, గ్రామ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, సహకార అధికారి సీనియర్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, ఏఈఓలు కిరణ్మయి, కరిష్మా, తిరుపతి, సంఘ కార్యదర్శి పులి రమేష్, సిబ్బంది అశోక్, ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అడ్వకేట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కనకం రమేష్



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 23 (జనం సాక్షి) : తెలంగాణ అడ్వకేట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షు డిగా రంగారెడ్డి కోర్టులో నిర్వహించిన ఎలక్షన్స్ లో మున్సిపాలిటీ పరిధిలోని చాగల్‌కు చెందిన స్టేషన్ ఘన్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ కనకం రమేష్ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కనకం రమేష్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నిక కు సహకరించిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయ వాద మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా స్టేషన్‌ఘనపూర్ ప్రాంత న్యాయవాదులు అందించిన సహకారం, మద్దతు పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని అనేక మంది న్యాయవాదులకు ఇప్ప టికీ హెల్త్ కార్డులు అందుబాటులో లేవని, న్యాయ వాదులందరికీ ఆరోగ్య భద్రత కల్పించే విధంగా హెల్త్ కార్డులు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా న్యాయవాదుల సంక్షేమం,వృత్తిపరమైన సమస్యలు,41 సీఆర్ పీసీకి సంబంధించిన అంశాలు, అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం, న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నివారణ వంటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘన పూర్ ప్రాంతం నుంచి తెలంగాణ అడ్వకేట్ ఫెడరే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని, ఈ గుర్తింపు తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని కనకం రమేష్ అన్నారు. ఈ గౌరవం స్టేషన్ ఘనపూర్ ప్రాంత న్యాయవాదులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తన ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాద మిత్రులకు, స్టేషన్ ఘనపూర్ ప్రాంత న్యాయవాదులకు, శ్రేయోభిలాషులకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని కనకం రమేష్ తెలిపారు.

నార్లపూర్ పోలీస్ స్టేషన్,ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్

కార్యాలయాన్ని తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా

ప్రజలకు సమర్థవంతమైన,పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశం



ములుగు ప్రతినిధి,నవంబర్23(జనం సాక్షి):- వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా సోమవారం రోజున ములుగు జిల్లాలోని నార్లపూర్ పోలీస్ స్టేషన్ మరియు ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అధికారులతో కలిసి డీఐజీకి ఘన స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ,మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్,క్రమశిక్షణ,యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ అధికారులు,సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ,పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు.సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన,సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్,కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా సిసిటిఎన్ ఎస్ 2.0,ఈ- సాక్ష్య,డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు,సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.అదే విధంగా డ్రగ్స్,గంజాయి,సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ,రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.మహిళలు, చిన్నారులు,వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సేవలందించాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నార్లపూర్ పోలీస్ స్టేషన్,ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఐజీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఎస్పి మనన్ భట్,ములుగు డీఎస్పీ రవీందర్,ఎస్పి ఇన్స్పెక్టర్ ప్రతాప్,పస్ర సీఐ దయాకర్,నార్లాపూర్ ఎస్ఐ కమలాకర్,ములుగు సీఐ సురేష్, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది- మంత్రి సీతక్క

ఐదు గ్రామాల్లో 144 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): అర్హులైన పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, సంక్షేమం, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ములుగు నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట, పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి, లంబాడీ తండా, సుబ్బక్కపల్లికి చెందిన మొత్తం 144 కుటుంబాలకు నూతన చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు. ఇందులో 74 వితంతు పింఛన్లు, 27 దివ్యాంగుల పింఛన్లు, 40 గీత కార్మికుల పింఛన్లు, 3 ఒంటరి మహిళా పింఛన్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షల మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా గుర్రంపేటలో 63 మంది, పెద్దాపూర్‌లో 49 మంది, లంబాడి తండాలో 12 మంది, బావుసింగ్‌పల్లిలో 10 మంది, సుబ్బక్కపల్లిలో 10 మంది పింఛన్లకు అర్హత పొందారని, అర్హులైన వాళ్లుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చాలాకాలంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పేదరికం, కుటుంబ పరిస్థితులు, అనారోగ్యం వంటి కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాలకు, పిల్లల విద్య, ఆరోగ్యం, కుటుంబ అభ్యున్నతికి సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన, కుటుంబంలో గౌరవం, భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులను మహిళల పేరుతో మంజూరు చేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బీమా సదుపాయాలు కల్పిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు వైద్య సహాయం వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని గుర్తు చేశారు. గ్రామాల్లో సీసీ రహదారులు, మురుగు కాలువలు, పంచాయతీ భవనాలు, సామూహిక భవనాల నిర్మాణంతో పాటు ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఐదు గ్రామాల్లో 144 కుటుంబాలకు కొత్త చేయూత పింఛన్లు : కలెక్టర్ రాహుల్ శర్మ..

జిల్లాలోని 12 మండలాల్లో కొత్త చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుండగా, ఇందులో భాగంగా ఐదు గ్రామాల్లో మొత్తం 144 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో వితంతు పింఛన్లు - 74, దివ్యాంగుల పింఛన్లు - 27, గీత కార్మికుల పింఛన్లు - 40, ఒంటరి మహిళల పింఛన్లు - 3 ఉన్నట్లు వివరించారు. పింఛన్ల కోసం ప్రజావాణితో పాటు వివిధ సందర్భాల్లో దరఖాస్తు చేసుకుని, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్ల మంజూరుతో ఆర్థిక భరోసా లభించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు తమ కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. అర్హులైన పేద, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విజయలక్ష్మి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, ఆర్డిఓ హరికృష్ణ, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఐదు గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ ఛైర్మన్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్ అభివృద్ధికి పునాదులు వేసింది డాక్టర్ తాటికొండ రాజయ్యనే

రాజయ్య అభివృద్ధిపై చర్చకు కడియం సిద్ధమా కడియం శ్రీహరికి మాలోత్ రమేష్ నాయక్ బహిరంగ సవాల్



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 23 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడే ముందు గతంలోజరిగిన అభివృద్ధి పనుల చరిత్ర తెలుసుకోవాలని, రాజయ్య హయాంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుం టూ కడియం శ్రీహరి విమర్శలు చేయడం సరికా దని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆ ర్డినేటర్, చిల్పూర్ మండల పార్టీ ఇన్‌చార్జి మాలోత్ రమేష్ నాయక్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్ రెడ్డి అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ అభివృద్ధిపై బహిరంగచర్చకు వస్తే తాము చేపట్టిన పనులు, ప్రస్తుత పాలకులు చేసిన పను ల వివరాలను జీవోలతో సహా ప్రజల ముందు ఉంచుతామని సవాల్ విసిరారు. కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాజయ్య హయాం లో నియోజకవర్గంలోజరిగిన అభివృద్ధి పనులను వివరించారు .2004నుంచి 2023 వరకు రాజయ్య ఎమ్మె ల్యేగా, ఉపముఖ్యమంత్రిగా, ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నాలుగో స్థానానికి తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కడియం శ్రీహరి 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరి, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, డాక్టర్ రాజయ్య పై విమర్శలు చేయ డం విడ్డూరంగా ఉందన్నారు. రాజయ్య హయాం లో 100 పడకల ఆసుపత్రి,జఫర్‌గడ్‌లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషిచేశారని, ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఏర్పాటులోనూ ఆయన పాత్ర కీలకమని తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడిగా జాతీయ స్థాయిలో అవా ర్డు పొందిన రాజయ్య, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 100 పడకల ఆసుపత్రిని తీసుకొచ్చారని వివరించారు. జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందేలా స్టేషన్ ఘన్‌పూర్‌కు పాలి టెక్నిక్ కళాశాలను తీసుకొచ్చిన ఘనత కూడా రాజయ్యదేనని వారు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో స్టేషన్ ఘన్‌పూర్‌కు డిగ్రీ కళాశాలనుతీసుకురాలేక పోయారని విమర్శించా రు. విద్యార్థులు ఎన్నోసార్లు ఆందోళనలు చేసినా స్పందించలేదని, డాక్టర్ రాజయ్య మాత్రం కేసీఆర్ ను ఒప్పించి నియోజకవర్గానికి డిగ్రీ కళాశాలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్, మైనార్టీ గురుకులం, ఆశ్రమ పాఠ శాలలు, జఫర్‌గడ్‌లో విద్యాసంస్థలు, వెలుగు స్కూల్ వంటి వాటి ఏర్పాటు లో ఆయన కృషి ఉందన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో మూడేళ్లు గడు స్తున్నా నియోజకవర్గానికి సీడీఎఫ్ నిధులు తీసు కొచ్చిన దాఖలాలు లేవని వారు విమర్శించారు. కొండాపూర్, లింగంపల్లి గ్రామాలతో పాటు వేలేరు మండల పరిధిలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొన్నారు. కమిషన్లకు ఆశపడి రీ-ఎస్టిమేషన్లు చేయి స్తూ, జీవోలు మార్చుకుంటూ గతంలో మంజూరైన పనులను తామే తీసుకొచ్చినట్లు ప్రచారం చేసు కుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం నమోదు చేసుకోవాలి

కొయ్యడా శ్రీనివాస్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం - 19వ వార్డులో ఆన్ లైన్ సేవలు ప్రారంభం



పరకాల, నవంబర్ 23, (జనంసాక్షి): ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం తప్పక నమోదు చేసుకోవాలని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పరకాల పట్టణంలోని 19వ వార్డులో కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆన్ లైన్ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాలకు కులమత బేదం లేకుండా సాయం అందిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలను ఆదుకున్నట్లే, కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి పేదవాడు బాగుండాలన్నదే ఈ పథకం లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, వార్డ్ ఆఫీసర్ బుచ్చిరాజు, ఆూణవీజ సతీష్, సతీష్ దుప్పటి, రాజేష్, పూసల సదానంద, ఎండి షఫీ, ఓ. సురేష్, గోపి, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చేకుముఖి టాలెంట్ టెస్టులో కర్లపల్లి విద్యార్థుల సత్తా

మండలంలో ప్రథమ స్థానం - ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక



గోవిందరావుపేట నవంబర్24 (జనం సాక్షి) : మండల స్థాయిలో నిర్వహించిన చేకుముఖి టాలెంట్ టెస్టులో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర) కర్లపల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.మండలంలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు పి. సిద్దు (10వ తరగతి), ఎ. నవనీత్ (9వ తరగతి), సిహెచ్. శివగణేష్ (8వ తరగతి).విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే ఈ విజయం సాధ్యమైందని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా ఇదే ప్రతిభను కొనసాగించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ముగ్గురు విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు.

భూపాలపల్లి జిల్లాకు ప్రొబేషనరీ డీఎస్పీ నియామకం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ప్రొక్టికల్ శిక్షణలో భాగంగా ప్రొబేషనరీ డీఎస్పీ సంధన నిఖిల్ కుమార్‌ను భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నుంచి ఆయన భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ పరిధిలో నిర్దేశిత శిక్షణ కార్యక్రమం ప్రకారం జిల్లా స్థాయి ప్రొక్టికల్ శిక్షణ పొందనున్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ శాఖ పనితీరు, క్షేత్రస్థాయి విధులు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల దర్యాప్తు తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహనతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని పొందనున్నారు. జిల్లా స్థాయిలో అందించే ఈ శిక్షణ భవిష్యత్తులో పోలీస్ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఎస్పీ తెలిపారు.

రెవెన్యూ ఉన్నతాధికారిపై సర్పంచ్ భర్త దౌర్జన్యం?

గురిచేస్తోంది. తాను చెప్పిన పని వెంటనే చేయాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం. ఒక అధికారిని వారం రోజుల్లో ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని చెప్పడం అంటే, అధికార వ్యవస్థ మీద ఎంత ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరుగుతోందో అర్థమవుతుందని పలువురు అంటున్నారు. ఈ ఫోన్ కాల్ తర్వాత రెవెన్యూ ఉన్నతాధికారి తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. నిబంధనల ప్రకారం తన విధిని తాను నిర్వర్తిస్తుంటే, ఇలాంటి బెదిరింపులు ఎదుర్కోవాల్సి రావడం బాధాకరమని ఆయన తన సన్నిహిత వర్గాలకు చెప్పుకున్నట్లు తెలిసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలి. కానీ, ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులే అధికారులను బెదిరించే స్థాయికి వెళితే పాలన ఎలా సాగుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ అధికారిని ఈ విధంగా బెదిరించడం సరైంది కాదని పలువురు పేర్కొంటున్నారు. మండల స్థాయి అధికారినే ఇలా బెదిరిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని పలువురు జిల్లా కలెక్టర్ ను ప్రశ్నిస్తున్నారు.

అన్ని శాఖల అధికారులకు ఇదే బెదిరింపులు

ఈ ఘటన ఒక్క రెవెన్యూ శాఖకే పరిమితం కాలేదని, మండలంలోని అన్ని శాఖల అధికారులకు కూడా అదే తరహాలో బెదిరింపులు వస్తున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏదైనా పని చెప్పిన వెంటనే కాకపోతే ఫోన్ చేసి ఒత్తిడి తేవడం, తన మాట వినకపోతే నీ అంతు చూస్తానంటూ బెదిరించడం సదరు సర్పంచ్ భర్తకి పరిపాటిగా మారిందని పలువురు అధికారులు వాపోతున్నారు. పంచాయతీ, విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయం, వైద్యం ఇలా ఏ శాఖ అధికారికైనా వేధింపులు తప్పడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీని వల్ల అధికారులు స్వేచ్ఛగా, నిర్భయంగా విధులు నిర్వర్తించలేని పరిస్థితి మండలంలో ఏర్పడిందని, నిబంధనల ప్రకారం పని చేయాలా, లేక ఒత్తిడికి తలొగ్గాలా అనే సందిగ్ధంలో పడాల్సి వస్తుందని పలువురు అధికారులు వాపోతున్నారు. ప్రతి చిన్న పనికి ఫోన్ చేసి ఒత్తిడి తెస్తే అధికారులు తమ దైనందిన విధులను ఎలా నిర్వర్తించగలరని, ఇలాంటి ధోరణి కొనసాగితే మండలంలో పాలనా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని అధికారుల తరపున మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు బదిలీ కోరుకునే పరిస్థితి కూడా ఏర్పడిందని, దీని వల్ల మండలానికి వచ్చే అధికారులు కూడా భయంతో పని చేయాల్సి వస్తుందని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

అధికార దాహానికి నష్టపోతున్న ప్రజలు

భూముల రీ-సర్వే అనేది రైతులకు చాలా కీలకమైన కార్యక్రమం. భూమి హద్దులు, రికార్డుల్లో తప్పులు సరిచేయడం ద్వారా భవిష్యత్తులో తగాదాలు తగ్గుతాయి. అలాంటి కీలక కార్యక్రమంలో పని చేస్తున్న సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల భోజనం విషయంలో కూడా ఇబ్బంది పెడితే, వారు భయంతో పని చేయలేని పరిస్థితి మండలంలో ఏర్పడింది. అధికారులపై ఒత్తిడి పెరిగితే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని, రైతులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు, భూమి సంబంధిత పనులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాలు ఇవన్నీ అధికారుల ద్వారానే జరుగుతాయని, అధికారులు భయంతో పని చేస్తే ఆ ప్రభావం నేరుగా ప్రజలపై పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో చిన్న సమస్య వచ్చినా అధికారి దగ్గరికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, అధికారుల చుట్టూ రాజకీయ ఒత్తిడి ఉంటే సామాన్యుడి గొంతు వినిపించదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే పనులు సకాలంలో పూర్తి కాకపోతే రైతుల భూమి వివాదాలు ఇంకా పెరుగుతాయని, దీని వల్ల కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని, చివరికి రైతు కుటుంబాలే ఆర్థికంగా, మానసికంగా నష్టపోతాయని పలు గ్రామాల పెద్దలు పేర్కొంటున్నారు.

సర్పంచ్ భర్తకు ఆ అధికారం ఎక్కడిది..?

గ్రామ పంచాయతీలో సర్పంచ్ కు చట్టపరంగా అధికారాలు ఉంటాయి. కానీ, సర్పంచ్ భర్తకు అధికారికంగా ఎలాంటి హోదా ఉండదు. అయినా మండలంలో అనేక చోట్ల సర్పంచ్ భర్తలే పెత్తనం చెలాయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వెంకటాపూర్ మండలంలో కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలిచింది భార్య అయినా పాలన నడిపేది మాత్రం భర్తలు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా సర్వేయర్లు, రెవెన్యూ అధికారులను బెదిరించే స్థాయికి వెళ్లడం చూస్తే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. మహిళా సర్పంచ్ లు స్వతంత్రంగా పని చేయాలని, వారి పేరుతో భర్తలు పెత్తనం చేయకూడదని మండలంలోని పలువురు మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మహిళా రిజర్వేషన్ ఉద్దేశం మహిళలు పాలనలోకి రావడమే తప్ప, వారి భర్తలు పాలించడం కాదని, ఇలాంటి పరిస్థితి కొనసాగితే మహిళా సాధికారత అనే మాటకే అర్థం లేకుండా పోతుందని మహిళా సంఘాల నాయకులు అంటున్నారు. గ్రామ పంచాయతీ సమావేశాల్లో కూడా సర్పంచ్ కు బదులు భర్తే మాట్లాడటం, నిర్ణయాలు తీసుకోవడం వంటివి సరికాదని వారు స్పష్టం చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలని మండల ప్రజల డిమాండ్

ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజలు కోరుతున్నారు. అధికారులకు రక్షణ కల్పించి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారి ఫిర్యాదు చేస్తే, ఫోన్ కాల్ రికార్డుల ఆధారంగా నిజాలు బయటకు వస్తాయని, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు అధికారులతో సమన్వయంతో పని చేయాలే తప్ప, బెదిరింపులతో కాదని పలువురు హితవు పలుకుతున్నారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి మరీ. ఒకవేళ ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే రేపు ఇదే ధోరణి మరింత పెరిగిపోవటం మూలంగా మండలంలో ఏ అధికారి కూడా ధైర్యంగా పని చేయలేని పరిస్థితి వస్తుందని, అందుకే వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అధికారులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న సర్పంచ్ భర్తపై చర్యలు చేపట్టి మండల అధికారులకు అండగా నిలవాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

డేంజర్ జోన్ ఇళ్ల జాబితాపై భూ నిర్వాసితుల ఆందోళన

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఇండ్లు కోల్పోయిన ప్రతి నిర్వాసితునికి వన్ టైం సెటిల్మెంట్ కాకుండా ప్రతి ఒక్క అర్హులైన వారికి పునరావాస స్థలం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. అనుమతులు లేని 1,062 ఇళ్ల పరిస్థితిపై ప్రశ్నించిన నిర్వాసితులకు స్పష్టమైన సమాధానం లభించకపోవడంతో బాధితులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకునేందుకు డేంజర్ జోన్ బస్టాండ్ వద్ద ఒక కౌంటర్, తహశీల్దార్ కార్యాలయంలో మరో కౌంటర్ ఏర్పాటు చేసి వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరిస్తామని తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ బండి స్వామి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మోండయ్య, జెన్కో సీఈవో ప్రకాష్, మాజీ సర్పంచ్ అశోక్ రావు, రెవిన్యూ అధికారులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.



విద్యార్థులతో జూమ్ ద్వారా డీఈఓ ముఖాముఖి

విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి: డిఈఓ ప్రశాంత్ రెడ్డి...

చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి): సోమవారం ఉదయం 6:45 గంటల నుండి 7 గంటల వరకు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా డిఈఓ ప్రశాంత్ రెడ్డి , డిసిఇబి సెక్రెటరీ కృష్ణమూర్తి, ఎంఈఓ పాపమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ జూమ్ మీటింగ్ ద్వారా ముఖాముఖి అయ్యారు. పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధనకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఉపాధ్యాయులతో సందేహాలను తీర్చుకుంటూ, అభ్యసనాన్ని సాగించాలని తెలిపారు. విద్యార్థులపైన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫోన్లు టీవీలకు దూరంగా ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు డిసెంబర్ చివరి నాటికి పదవతరగతి సిలబస్ పూర్తి చేయాలని, ప్రత్యేక తరగతులను విజయవంతం చేయాలని డిఈఓ ప్రశాంత్ రెడ్డి కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రశ్నాపత్రం బ్లూ ప్రింట్, వివిధ విద్యా సామర్థ్యాలు,పరీక్ష విధానం పై విషయ నిపుణులచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు కోరగా డిఈఓ సానుకూలంగా స్పందించారు.

మనుగొండలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు ప్రారంభం

గీసుకొండ మండలం, నవంబర్ 23, (జనం సాక్షి) : గీసుకొండ నవంబర్ 23: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం మనుగొండ గ్రామంలో ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబ పెద్దలు సహజంగా లేదా ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో వారి నామినీకి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల బీమా పరిహారం అందజేయనున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని 840 రేషన్ కార్డుల కుటుంబాల వారు ప్రతి కుటుంబం నుంచి కుటుంబ పెద్ద ఆధార్, రేషన్ కార్డులతో గ్రామపంచాయతీ కార్యాల యానికి వచ్చి నమోదు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ కోరారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు నమోదు కార్యక్రమం కొనసాగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, 1వ వార్డు సభ్యులు రజనీకాంత్, 4వ వార్డు సభ్యురాలు తోట నవీన, 7వ వార్డు సభ్యులు తుప్పరి ఉదయ్ శంకర్, 9వ వార్డు సభ్యులు లాదెళ్ల చిరంజీవి, ఓదెల సురేష్, కందికొండ రాజకుమార్, కందికొండ ప్రభాకర్, కంబాల సాంబరాజు పాల్గొన్నారు.

భరత్ కుటుంబానికి గ్రామస్తుల చేయూత



ఐచ్చన్నపేట(జనం సాక్షి): బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన తేలుకంటి భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చు నిమిత్తం గ్రామానికి చెందిన ఒక్క ఊరోల్లం, ప్రగతి యూత్ అసోసియేషన్ లో ఉన్న సభ్యులంతా గ్రూప్ అడ్మిన్ బొమ్మెన కేశవర్ధన్ (బొమ్మేనరాజు) విజ్ఞప్తి మేరకు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రూపాయి 70 వేల వరకు ఆర్థిక సహాయం అందించారు . అయినా కూడా భరత్ పరిస్థితి విషమించి మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలు ము కున్నాయి. గ్రామస్తులందరితో తలలో నాలుకలా ఉండే భరత్ అకాల మృతి కుటుంబానికి తీరం లోటని కొనియాడారు. ఈ మేరకు దాతలు అందించిన ఆ మొత్తాన్ని గ్రూప్ అడ్మిన్ రాజు ఆధ్వర్యంలో సోమవారం భరత్ ఇంటికి వెళ్లి అమ్మ అరుణ సోదరుడు సాయి ప్రదీప్ కు అందించారు. కార్యక్రమంలో రెండు గ్రూపుల సభ్యులు గిరబోయిన అంజయ్య, కొత్తపెళ్లి ప్రవీణ్, దొంతుల చంద్రమౌళి, తేలు కంటి శ్రీనివాస్, గుంటిపల్లి మల్లికార్జున్, బాసెట్టి వేణు, గిరబోయిన బాల సిద్ధులు, తేలు కంటి వెంకట్ రాజు, గిరబోయిన పరశరాములు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

విస్తృత ప్రచారం చేపట్టాలని, టామ్ టామ్ నిర్వహించాలని తెలిపారు. అనంతరం కార్యాలయ సమావేశ మందిరంలో లింగాపూర్, తిర్యాని మండలాలలో అమలవుతున్న టి జి ఐ ఎల్ పి కార్యక్రమానికి సంబంధించిన శిక్షకులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కల్పనలో భాగంగా పథకం అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి అవసరమైన ఆర్థిక చేయు తను అందించాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి నిరుపేద జీవనోపాధి మెరుగుపడేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్, మండల విద్యాధికారి అంజయ్య, డి పి ఎం యశోద, ఎ పి ఎం లు శ్రీనివాస్, సూర్యకాంత్, వి బి జి రామ్ జి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఎ.సి.పి.లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. లపై అఘాయిత్యాల నిరోధక చట్టం-1989, సవరణ చట్టం-2015 నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అఘాయిత్యాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలని, విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమోదైన కేసులలో బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం మంజూరు చేయాలని, పరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలని తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన న్యాయ సహాయం, వైద్య సహాయం, భద్రత, పునరావాస సదుపాయాలు కల్పించాలని సూచించారు.

కొండెక్కిన భూగులోని వెంకన్న

- మూడు రోజులు అంగరంగా జరుగనున్న జాతర
- ఈనెల 27 తో ముగియనున్న జాతర

రేగొండ,నవంబర్ 23(జనం సాక్షి): బుగులోని జాతర (భూగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామ శివారులోని కొండల్లో ప్రతి ఏటా కార్తీక మాసంలో ఘనంగా జరిగే ప్రసిద్ధ ఆధ్యాత్మిక ఉత్సవం. 2026 సంవత్సరానికి సంబంధించి ఈ జాతర నవంబర్ 23 నుండి నవంబర్ 27 వరకు అంగరంగ వైభవంగా జరుగనుంది. ఈ తరుణంలో సోమవారం తిరుమలగిరి గ్రామంలోని జాతర పురోహితులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ఇంటి నుండి స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా గ్రామస్తులు అంగరంగ వైభవంగా కొండపైనున్న గుహాలోకి చేర్చడంతో జాతర మొదలయ్యింది.

శుక్రవారం వరకు జరిగే ఈ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర చైర్మన్ గంగుల రమణ రెడ్డి, ఈఓ శ్రీనివాస్,సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ అన్ని సౌకర్యాలు కల్పించారు.ఆర్టీసీ సర్వీసులను అందుబాటులో ఉంచారు. భూపాలపల్లి, పరకాల నుంచి బస్సులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా శివారు జిల్లాల నుంచి భక్తులు జాతరకు అధిక సంఖ్యలో తరలి వస్తారు.

జాతరలో ఆకట్టుకునే ఆహ్లాద వాతావరణం...

బుగులోని జాతర ప్రతి ఏటా కార్తీకమాసంలో



ఘనంగా నిర్వహిస్తారు. శైవత్వం, వైష్ణవత్వం కలిసి ఉండటం దీని ప్రత్యేకత. కొండ కింద భాగంలో శిముడి గుడి ఉంటుంది. కొండ పైభాగంలోని గుహలో వెంకటేశ్వరసామి నెలవై ఉంటాడు. బుగులోని గుట్టలకు ఆనుకొని పురాతన చరిత్ర కలిగిన పాండవుల గుట్టలు ప్రత్యేక ఆకర్షణ. ఇక్కడి వాతావరణం భక్తులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఒకవైపు ఆధ్యాత్మికత, మరో వైపు ఆహ్లాదంతో ఈ క్షేత్రం ప్రత్యేకతను సంతరించుకుంది. భక్తులు పిల్లాపాపలతో దైవాన్ని దర్శించుకొని రమణీయ వాతావరణంలో సేద తీరుతుంటారు.

కార్యక్రమాలు ఇలా...

కార్తీక మాసం కావడంతో భక్తులు బుగులోని జాతరలో భాగంగా కొండ పైన ఎత్తైన ప్రాంతంలో ఉన్న గండం దీపంలో నువ్వుల నూనె పోసి దీపం వెలిగించి మొక్కులు తీర్చుకుంటారు. ఈనెల 23న స్వామివారిని పల్లకీలో తిరుమలగిరి గ్రామం నుంచి మేళతాళాల నడు మ ఊరేగింపుగా తీసుకొచ్చి కొండపై చేర్చారు. దీంతో జాతర ప్రా రంభమయ్యింది. 24న స్వామివారి కల్యాణం, ఏనుగు బాణాలు తిరగడం కార్యక్రమాలు నిర్వహిస్తారు. 25న అభిశేకాలు, వాహనాలు తిరుగడం,26న ప్రత్యేక పూజలు, మొక్కుబడులు తదితర కార్యక్ర మాలు జరుగుతాయి. 27న ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం మేళతాళాలతొ స్వామివారిని కొండ పైనుంచి ఊరేగింపుగా తిరుమ లగిరి గ్రామానికి చేర్చడంతో జాతర ముగుస్తుంది.

పటిష్టంగా పోలీస్ బందోబస్తు...

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ జాతర సందర్భంగా 12 మంది ఎస్ఐలు,సుమారు 170 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ జాతర ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టింది.

ఘనంగా గౌడన్నల కార్తీక వనభోజనాలు



మంగపేట నవంబర్ 23(జనంసాక్షి) : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామివారి క్షేత్రంపై సోమవారం గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనం, కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. చెరుపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గాజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ వనభోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మండల వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుపల్లి గ్రామానికి చెందిన జూనియర్ న్యాయవాది గాజుల శ్రావణ్ కుమార్ గౌడ్ హాజరై ప్రసంగించారు. మంగపేట మండలంలోని గీత కార్మికులకు ప్రమాద బీమా, కాటమయ్య రక్షణ కిట్లు, చేయూత పెన్షన్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రావుల శ్రీనివాస్, గాజుల ఈశ్వరయ్య, నక్క యాకయ్య, గంట దేగరాజు, గంట చిట్టిబాబు, గాజుల పవన్ కుమార్, గాజుల లక్ష్మయ్య, బొంబోతుల మురళి, బండపల్లి యాకయ్య, గడ్డం పరమేష్, గడ్డం మల్లయ్య, గౌన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత నిర్మాణం నీటిని ఆదా చేయాలి

వేలేరు, నవంబర్ 22 (జనం సాక్షి) : నీటిని ఒడిసి పెట్టాలి నీటినీ ప్రతి ఒక్కరు సంరక్షించాలి అని గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు. వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిసి కాలనిలో వాటర్ ట్యాంకి దగ్గర ఎస్‌బిఎం, గ్రామ పంచాయతి నిధుల ద్వార కమ్యూనిటీ సోక్ పిట్ (ఇంకుడు గుంత) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ వాటర్ ట్యాంకి(శుభ్రం) వాష్ చేసినప్పుడు వస్తున్న నీటిని భూమిలోకి ఇంకింపజేసి, సామూహిక నీటి సంరక్షణ కోసం ఉపయోగపడుతుంది, భూగర్భ జలాల పెంపుకు ఉపయోగప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ,వార్డు సభ్యులు రణధీర్ రెడ్డి, సునీల్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

అండగా ఇందిరమ్మ ప్రమాద బీమా

బిఆర్ఎస్ సర్పంచ్ రేగ సుజాత

గూడూరు, నవంబర్23 (జనంసాక్షి): అనుకోని ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారని బిఆర్ఎస్ సర్పంచ్ రేగ సుజాత తెలిపారు.సోమవారం గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈసం రమేష్, పెనక అశోక్,దొంతోజు సదానందం,చారి,బిక్కి, ఉపేందర్,ఎట్టి రాజు,బీజ్జ రణధీర్,కల్తీ సురేందర్, కోరం భాగ్యలక్ష్మి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు,బాలికల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

- మైలారంలో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన

రాయపర్తి,నవంబర్ 23 (జనంసాక్షి): మహిళలు,బాలికల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ ఎస్సై రావెళ్ల రామారావు సూచించారు.రాయపర్తి మండలం మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ శ్రీకాంత్ నిర్వహణలో ఆదివారం సేవ్ విలేజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిర్ర వేణు మాతృత్వం,తల్లి బాధ్యతలు,పిల్లల పట్ల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల



గురించి వివరించారు. అనంతరం షీ టీమ్ ఎస్సై రామారావు మాట్లాడుతూ.. 2015లో వరంగల్‌లో షీ టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం లేని వ్యక్తుల సందేశాలకు స్పందించి యువతులు మోసపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 60 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి,ఎం.సంపత్ రావు

ములుగు,నవంబర్ 23(జనం సాక్షి): ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి,ఎం.సంపత్ రావులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుంచినేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.ప్రజావాణిలో అందిన



దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించా లన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణిలో ములుగు మండలానికి చెందిన ప్రింట్ మీడియా పాత్రికేయులు ఇళ్లు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.భూ సమస్యలకు సంబంధించి 11,ఇందిరమ్మ ఇండ్లకు 1, పింఛన్లకు16,ఇతర సమస్యలకు సంబంధించి 10 చొప్పున మొత్తం 38 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి. నవంబర్ 23 (జనంసాక్షి) : మండలంలోని శాతపురం గ్రామంలో లకావత్ మహేందర్ – మనీషా, గన్న అజయ్ రెడ్డి – ప్రసన్న నూతన వధువు వరుల వేడుకలు జరుగగా, సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తదితరులున్నారు.



మట్టేవాడలో చత్రపతి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

గూడూరు,నవంబర్23(జనంసాక్షి): గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో సోమవారం చత్రపతి వాకర్స్ అసోసియేషన్ కు నూతన కమిటీకి అబ్దుల్ కలాం వాకర్స్ మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న సదానందం,ఒలంపిక్ అధ్యక్షులు రేగ పాపయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకునేందుకు ముఖ్య అతిథిగా డా.పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ హాజరైనారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా రేగ సాంబయ్య,అధ్యక్షులుగా ముయ్యబోయిన వెంకన్న,సి ఆర్టి ఉపాధ్యక్షులుగా వట్టం శ్రీరాములు,ఐలబోయిన భూపతి రావు, ప్రధాన కార్యదర్శి గా పూనెం సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా బొడ్డు రాములు, కోశాధికారి పొనక శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శిగా షేక్ అన్వర్ మొహమ్మద్ జాఫర్, కార్యవర్గ సభ్యులుగా రేగ వెంకన్న, పూనెం లక్ష్మీనారాయణ,మేడ అనిల్,ఎట్టి రాజు, సోలం ప్రవీణ్ గట్టి సాంబయ్య, పిజ్జా పాపయ్య, రేగ శ్రీనివాస్,ఈసం భరత్,షేక్ అజిత్ ను ఎన్నుకున్నారు. అనంతరం వారందరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన బుడిగె సతీష్‌గౌడ్



గూడూరు, నవంబర్23 (జనంసాక్షి): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు,తెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన రాజకీయ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వేం నరేందర్‌రెడ్డి కలిసి ఉన్న ప్రత్యేక చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. మహబూబాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానాన్ని చూపుతూ అభివృద్ధిలో ముందుకు నడిపిస్తున్న సందర్భంగా వేం నరేందర్‌రెడ్డికి సతీష్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న సతీష్‌గౌడ్‌ను వేం అభినందించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన..

డివిజనల్ పంచాయతీ అధికారి కే.సతీష్



కాసిపేట (జనంసాక్షి) : కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులను సోమవారం డివిజనల్ పంచాయతీ అధికారి బెల్లంపల్లి, కే.సతీష్ పరిశీలించారు. గ్రామాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న తాగునీటి సరఫరా, వీబీజీ రామ్ జీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. వీబీజీ రామ్ జీ పనుల్లో చేపడుతున్న ఇంకుడు గుంత లకు మార్క్ అవుట్ ఇచ్చారు. గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలు బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణ పనులు , పారిశుధ్య పనుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలమట్టాలు పెరుగుతాయని, గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద వీటి నిర్మాణం చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.

కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్,ఎంపీవో షేక్ సప్దార్ అలీ, ఆర్ డబ్ల్యూ ఎస్ (ఏఈ) వినయ్, ఉపసర్పంచ్ బూరుగుపల్లి రమేష్ , పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనార్పల్లి ఆశ్రమ పాఠశాలలో

డిప్యూటీ డైరెక్టర్ సందర్శన

- వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి
- డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ



కెరమెరి, నవంబర్ 23 (జనంసాక్షి) : కెరమెరి మండలంలోని అనార్పల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సోమ వారం సందర్శించారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఆయన, తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటగది, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు చాలా కీలకమైనదని, ఈ సమయాన్ని వృథా చేయకుండా ప్రతి రోజూ ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాల ని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, మోడల్ పరీక్షలు పెట్టి, మార్కులు తక్కువ వచ్చిన చోట మళ్లీ బోధించాలని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని, సెల్ ఫోన్, ఇతర వ్యసనాల కు దూరంగా ఉండి లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రత పాటిం చాలని సిబ్బందిని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ సమస్యలు ఎమ్మెల్యే కోవ లక్ష్మీ దృష్టికి


- సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి): గ్రామ పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీని మర్యాదపూర్వకంగా చేశారు. గోలేటి గ్రామ సర్పంచ్ అజ్మీర బాబురావు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడతల మల్లయ్య,వార్డు సభ్యులు కడతల స్వాతి,అజ్మీర లక్ష్మీ ప్రసన్న,మీడిగొండ లక్ష్మి, జుముడి అరుణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాలు



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటికి చట్టపరమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ నితికా పంత్) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా,నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ అందిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.



చేతిపంపు మరమ్మతు..

తీరిన మంచినీటి కష్టాలు

కెరమేరీ, నవంబర్ 23(జనంసాక్షి) : అగర్వాడ గ్రామపంచాయతీ పరిధిలోని నీంగూడ గ్రామంలో మొరాయించిన చేతిపంపును సర్పంచ్ వాడుగురే రోజా సోనాజీ ఆధ్వర్యంలో సోమవారం మరమ్మతు చేయించారు. గ్రామంలోని చేతిపంపు కొన్ని రోజులుగా మొరాయించడంతో గ్రామస్తులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం సర్పంచ్ దృష్టికి రాగానే స్థానిక సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో పంపు విడిభాగాలను పరిశీలించి, మరమ్మతు ప్రక్రియ చేపట్టారు. మరమ్మతుల అనంతరం పంపు నుంచి తిరిగి నీరు రావడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

సామాజిక సామరస్య పరిష్కార కేంద్రం ఏర్పాటు

కౌటాల నవంబర్ 23 (జనం సాక్షి): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా జడ్జి జి. అనూష ఆధ్వర్యంలో సామాజిక సామరస్య పరిష్కార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా ప్రజల మధ్య తలెత్తే సామాజిక సమస్యలు, వివాదాలను పరస్పర చర్చలతో సామరస్యపూర్వకంగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోనున్నారు. కేంద్రం నిర్వహణ కోసం కొమురం మంతయ్య, దుర్గం జానకిరావు, బండి రాజేందర్ గౌడ్‌లను కమిటీ సభ్యులుగా నియమించారు. ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందిం చేందుకు దోహదపడనుందని తెలిపారు.

జాతీయ కరాటే పోటీల్లో స్లేట్ విద్యార్థుల విజయభేరి

- టీమ్ కటాలో స్లేట్ స్కూల్‌కు ప్రథమ స్థానం.. స్లేట్ హైస్కూల్‌కు తృతీయ స్థానం



జన్నారం, నవంబర్ 23 (జనంసాక్షి): ఆసిఫాబాద్‌లో నిర్వహించిన 7వ నేషనల్ లెవల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే అండ్ కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్-2026లో జన్నారం మండలంలోని స్లేట్ స్కూల్, స్లేట్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో టీమ్ కటా విభాగంలో స్లేట్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా, స్లేట్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకుని సత్తా నిరూపించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో స్లేట్ విద్యార్థులు కఠోర సాధన, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం మరియు అద్భుతమైన సమన్వయంతో రాణించి విజేతలుగా నిలిచారు.

విజేతల వివరాలు (మొత్తం 9 మంది విద్యార్థులు): ప్రథమ స్థానం (స్లేట్ స్కూల్): కె. అదృష్ట , ఎం. అక్షర , డి. మృద యాదవ్ . తృతీయ స్థానం (స్లేట్ హైస్కూల్): బి. రిశ్విక్ , కె. ఆర్యన్ , ఎస్. ధనుష్ , ఎం. ఆదిత్య , సిహెచ్. వైభవ్ కృష్ణ , జి. కుశాల్ .జాతీయ స్థాయి వేదికపై ప్రథమ, తృతీయ స్థానాలు దక్కించుకోవడం గర్వ కారణంగా నిలిచింది. కరాటే కేవలం ఆత్మరక్షణ విద్య మాత్రమే కాదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయపాలన, ఆత్మవిశ్వాసం మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా టీమ్ కటా విభాగంలో విజేతలుగా నిలవాలంటే నిరంతర సాధనతో పాటు జట్టు సభ్యుల మధ్య సమన్వయం, సమయస్ఫూర్తి ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించి పాఠశాలలకు, మండలానికి పేరుప్రతిష్టలు తీసుకొచ్చిన విజేతలను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఎనుగు రజిత రెడ్డి, స్లేట్ హైస్కూల్ ప్రిన్సిపల్ ప్రియా శివ, స్లేట్ స్కూల్ ప్రిన్సిపల్ షిరిన్ ఖాన్, కరాటే మాస్టర్ బచ్చల కృష్ణ, ఉపాధ్యాయులు రాజశేఖర్, సంతోష్ ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



కెరమెరి, నవంబర్ 23(జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సాయిరాం సూచించారు. సోమవారం కెరమెరి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తు నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. భీమా చేసుకున్న వ్యక్తి ఏ కారణం చేత అయిన మరణించిన నామినీ పేరు మీద ఆర్థిక సహాయం అందుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నామినీ వివరాలతో పాటు తమ ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఒక కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సహకరించాలి



నిర్మల్ టౌన్ , నవంబర్ 23 (జనంసాక్షి) : జర్నలి స్టుల సంక్షేమం, వృత్తి పరమైన భద్రతకు ప్రాధా న్యమివ్వాలని టీయూడబ్ల్యూజే-ఐజే యూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య కోరారు. డిసెంబర్ 1న నిర్వహించనున్న యూనియన్ జిల్లా మహాసభలకు హాజరుకావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, ఇళ్ల స్థలాల కేటాయింపు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, మున్సిపల్ పాలకవర్గం తరపున సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్, కార్యదర్శి మనోజ్ పాల్గొన్నారు.